# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

సోమవారం 22, డిసెంబర్ 2025 | 16 పేజీలు




## సుపారీ ఇచ్చి... హత్య చేయించి

**అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్నాడని......**

**కన్నతండ్రి, కట్టుకున్న భార్య నిందితులు**

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:
కట్టుకున్న భర్తను అతన్ని తండ్రి సహాయంతో సుపారీ యిచ్చి హత్య చేయించిన

2వ పేజీలో...




## నేడు కొలువుదీరనున్న..
# కొత్త పాలకవర్గాలు

2 లో..

**ముగిసిన ప్రత్యేక అధికారుల పాలన**

**సర్పంచ్‌లకు సమస్యలతో స్వాగతం పలుకుతున్న గ్రామాలు**

ముత్తారం, ప్రభాతవార్త:
ఇటీవల గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు నేడు ప్రమాణస్వీకారంతో కొలువుదీరనున్నారు. ఈ నెల 20న ప్రమాణ స్వీకారం చేయాల్సి ఉండగా, మూహూర్తాలు సరిగ్గా లేవని పలువురు సర్పంచ్ నుంచి వచ్చిన అభ్యర్థనల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రమాణస్వీకార మహోత్సవాన్ని ఈ నెల 22కు వాయిదా వేసింది. దీంతో నేడు గ్రామ పంచాయతీ కొత్త పాలక వర్గాలు కొలువదీరనున్నాయి. అన్ని గ్రామ పంచాయతీలలో పూర్తి స్థాయిలో ప్రమాణస్వీకారాలకు ముమ్మరంగా ఏర్పాటు జరుగుతున్నాయి. ఇది ఇలా ఉంటే గత సర్పంచ్ పాలన ముగియడంతో ప్రభుత్వం గ్రామాలకు ప్రత్యేకాధికారులను నియమించి పాలన కొనసాగించింది. అయితే రెండేళ్లుగా సర్పంచ్ ఎన్నికలు జరగకపోవడంతో గ్రామాల్లో ప్రత్యేకాధికారుల పాలనలో సమస్యలు పేరుకుపోయాయి.

అంతర్గత రోడ్లు, డ్రైనేజీ కాలువ తీయించడం, పారిశుద్ధ్య పనులు చేయించడం, విద్యుదీకరణ పనులు, స్వచ్ఛమైన తాగునీటి సౌకర్యాలు గ్రామాల్లో ప్రజలందరికీ కల్పించడం, రైతులకు పంటలు పండిరచేందుకు సాగునీరు అందించడం, యువతకు, నిరుద్యోగులకు స్వయం ఉపాధి పథకాలను అందించడం, ఇలా అనేక పనులు నిలిచిపోయాయి. దీంతో గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఇప్పుడు ఎన్నికలు జరిగి నూతన సర్పంచ్‌లు ఎన్నికవ్వగా సోమవారం సర్పంచ్‌లు ప్రమాణస్వీకారం మొదలు వారికి



2 లో..


## పంచాయతీ భవనాలు లేక..
# పరేషాన్!

**అద్దె భవనాల్లో కొలువు తీరనున్న పాలకవర్గం**

**ధర్మారంలో టెంట్ కిందనే ప్రమాణ స్వీకారం**

**పాలకవర్గానికి స్వాగతం పలుకుతున్న సమస్యలు**

కోనరావుపేటరూరల్ ప్రభాతవార్త:
నూతన సర్పంచులకు కొత్త సవాలే వచ్చి పడిింది. మూడు విడతల్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహించిన ప్రభుత్వం, గెలుపొందిన సర్పంచ్, వార్డు సభ్యులకు ప్రమాణ స్వీకార మహోత్స వాన్ని సోమవారం నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసింది. కానీ కొలువు తీరనున్న పాలకవర్గంకు పక్క గ్రామపంచాయతీ భవనాలు లేక ఇబ్బందులు పడే పరిస్థితి నెలకొంది. మండలంలో 28 గ్రామ పంచాయతీలు ఉండగా అందులో



2 లో..

# కొండెక్కిన కోడి గుడ్డు ధర

**హోల్‌సేల్‌లో రూ.7.30పైసలు, మార్కెట్‌లో రూ.8**

**ఉత్పత్తి తగ్గడంతోనే భారీగా పెరిగిన ధర**

**ఇదే ఆల్ ‌టైమ్ రికార్డు**

**గుడ్డు పేరు వింటేనే గుబులు**

ముత్తారం, ప్రభాతవార్త:
కోడి గుడ్డు ధర కొండెక్కింది. కొన్ని నెలల క్రితం బహిరంగ మార్కెట్‌లో రూ.5 ఉన్న కోడి గుడ్డు ధర ప్రస్తుతం గరిష్టంగా రూ.8కి చేరింది. హోల్‌సేల్ మార్కెట్‌లోనే ఒక్కో కోడి గుడ్డుకు రూ.7.30పైసలుండగా పౌల్ట్రీ రంగ చరిత్రలోనే ఇదే ఆల్ ‌టైమ్ రికార్డుగా చెబుతున్నారు. గతంలో 30 కోడిగుడ్లు రూ.160 నుంచి 170 వరకు అమ్ముతుండే వారు. అయితే ప్రస్తుతం 30 కోడి గుడ్లకు రూ.210 నుంచి 220 వరకు హోల్‌సేల్ మార్కెట్‌లోనే విక్రయిస్తున్నారు. ఇక నాటు కోడి గుడ్ల ధరైతే చెప్పనవసరం లేదు. ఒక్కో గుడ్డును ఏకంగా రూ.15 వరకు

## నేడు కొలువు దీరనున్న గ్రామ పంచాయతీ కొత్త పాలక వర్గాలు

(మొదటి పేజీ తరువాయి..)

సమస్యలు స్వాగతం పలుకుతున్నాయి. గడిచిన 20 నెలలుగా పాలక వర్గం లేకపోవడంతో కేంద్ర ప్రభుత్వం నుంచి పంచాయతీలకు వచ్చే నిధులు విడుదల కాలేదు. అప్పటి నుంచి పంచాయతీలకు కేవలం రాష్ట్ర నిధులే వచ్చాయి. పాలక వర్గాలు కొలువు దీరగానే కేంద్రం నుంచి పంచాయతీలకు రావాల్సిన ఆర్థిక సంఘం నిధులు ఒకేసారి రానున్నాయి. ఈ నిధులు వచ్చిన వెంటనే పాత బకాయిలు చెల్లించి కొత్త పనులు చేపట్టేందుకు వీటిని వినియోగించనున్నారు. అయితే నేడు సర్పంచ్‌లు కొలువు దీరుతుండటంతో సమస్యలు పరిష్కారమవుతాయని గ్రామాల ప్రజల్లో ఆనందం వెల్లివిరుస్తుంది.

## పంచాయతీ భవనాలు లేక పరేషాన్..!

(మొదటి పేజీ తరువాయి..)

కొన్నిటికే పక్కా భవనాలు ఉన్నాయి. మరికొన్ని గ్రామపంచాయతీలు శిథిలావస్థకు చేరడం, మరికొన్ని పెద్ద భవనాల్లో ఉండడంతో వచ్చే పాలకవర్గానికి సౌకర్యాలు లేక ఇబ్బందులు పడే పరిస్థితి నెలకొంది. సోమవారం గెలుపొందిన సర్పంచ్, వార్డు సభ్యులను గ్రామ ప్రత్యేక అధికారి ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. కొన్ని పక్కా గ్రామపంచాయతీలు ఉండగా మరికొన్నిచోట్ల మధ్య భవనాలు ప్రమాణ స్వీకార మహోత్సవంకు ముమ్మర ఏర్పాట్లు పంచాయతీ కార్యదర్శులు చేశారు. అందులో భాగంగా ధర్మారం గ్రామంలో పాత గ్రామపంచాయతీ శిథిలావస్థకు చేరడంతో దానిని కూల్చివేశారు.

రెండేళ్లుగా అద్దె భవనంలో పంచాయతీ భవనాన్ని నిర్వహణ సాగిస్తున్నారు. కూల్చివేసిన పంచాయతీ భవన స్థానంలో టెంటు వేసి అక్కడే పాలకవర్గం ప్రమాణ స్వీకారం చేసేందుకు ఏర్పాటు చేశారు. ఇలా కొత్తగా వచ్చిన సర్పంచ్లకు పంచాయతీ భవనాలు లేక పరేషాన్ అయ్యే పరిస్థితి నెలకొందని వాపోయారు. అ ప క్క భవనం లేని చోట్ల వెంటనే నిధులు మంజూరు చేసి, నిర్మాణాలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## కొండెక్కిన కోడి గుడ్డు ధర

(మొదటి పేజీ తరువాయి..)

విక్రయిస్తున్నారు. ఉత్పత్తి తగ్గడం డిమాండ్ పెరగడంతో కోడి గుడ్ల ధర ఆకాశాన్నంటుతున్నాయి. గతంలో ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కలిపి రోజుకు సుమారు 8 కోట్ల గుడ్లు ఉత్పత్తి అయ్యేవి. అయితే, కోడి గుడ్ల ఉత్పత్తికి అవసరమయ్యే దాణ, మక్కలు, చేపపొట్టు వంటి వాటి ధరలు పెరిగిపోవడంతో చాలా మంది పౌల్ట్రీ రైతులు కోళ్ల ఫారాల నిర్వహణ ఆపేశారు. దీంతో గుడ్ల ఉత్పత్తి తగ్గిపోయింది.

ఒకప్పుడు ప్రతి రోజు కనీసం 20 కోట్ల గుడ్లు కోల్డ్ స్టోరేజ్‌లో నిల్వ ఉండేవని, ఇప్పుడా పరిస్థితి లేదని పౌల్ట్రీ పరిశ్రమ ప్రతినిధులు చెబుతున్నారు. ఇది ఇలా ఉంటే భారీగా పెరిగిన కోడి గుడ్ల ధరతో గుడ్డు అంటేనే సామాన్యుడు గుబులు చెందుతున్నాడు. తక్కువ ధరలో ఎన్నో పోషకల విలువలు కలిగి ఉండే కోడి గుడ్డును విక్రయించాలంటేనే సామాన్యుడు వెనుకడుగు వేస్తున్నాడు.

## సుపారీ ఇచ్చి... హత్య చేయించి

(మొదటి పేజీ తరువాయి..)

ఘటన రామడుగు మండలం లక్ష్మీపూర్ గ్రామంలో చోటు చేసుకుంది.ఆలస్యంగా వెలుగు లోకి వచ్చిన ఈ ఘటన వివరాలు ఇలా ఉన్నాయి.రామడుగు మండలంలోని లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన గాదె అంజయ్య (36) ఈ నెల 2న హత్యకు గురికాగా 5 వ తేదీన కెనాల్ లో మృతదేహం లభ్యమైంది. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ ప్రారంభించారు. అక్రమ సంబంధానికి అడ్డు వస్తున్నాడనే కారణంతో తండ్రి, భార్యే సుపారీ ఇచ్చి అంజయ్యను హత్య చేయించినట్లు విచారణలో తేలింది. ఈ మేరకు హత్యకు పాల్పడిన ఐదుగురు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు పట్టుబడిన నిందితులను రూరల్ ఏసిపి విజయ్ కుమార్ మీడియా ముందు హాజరు పరిచి వివరాలు వెల్లడించారు. లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన గాదె లచ్చయ్య (63) తన కోడలు శిరీషతో అక్రమ సంబంధం కలిగి ఉన్నాడు. 2017లో ఉపాధి నిమిత్తం విదేశాలకు వెళ్లిన శిరీష భర్త అంజయ్య, 2019లో తిరిగి వచ్చిన తర్వాత తండ్రి, భార్యల మధ్య ఉన్న సంబంధాన్ని చూసి వారిని మందలించాడు. దీనితో తమ సాన్నిహిత్యానికి అడ్డుగా ఉన్న అంజయ్యను వదిలించుకోవాలని తండ్రి, భార్య పథకం వేశారు.

నేరుగా చంపితే అనుమానం వస్తుందని భావించిన లచ్చయ్య, అదే గ్రామానికి చెందిన కొలిపాక రవి సహాయంతో సుపారీ గ్యాంగ్‌ను సంప్రదించాడు. రవి తన బంధువైన ఉప్పరపల్లి కోటేశ్వర్, అతని స్నేహితుడు మహమ్మద్ అబ్రార్‌లకు అంజయ్యను చంపేందుకు రూ. 3 లక్షల ఒప్పందం కుదుర్చుకున్నాడు. అంజయ్యతో స్నేహం పెంచుకున్న కోటేశ్వర్, అబ్రార్‌లు గత కొన్ని రోజులుగా అతనితో కలిసి మద్యం సేవించేవారు.

ఈ నెల 02వ తేదీన మద్యం తాగుదామని అంజయ్యను ఊరి చివర కెనాల్ సమీపంలోకి పిలిచి మద్యం తాగించి, మత్తులోకి జారుకున్న తర్వాత కోటేశ్వర్ గొంతు నులమగా, అబ్రార్ చేతులు పట్టుకుని అంజయ్యను హతమార్చారు.మరో నిందితుడు రవి దగ్గరుండి ఈ విషయాన్ని లచ్చయ్యకు చేరవేశాడు. సాక్ష్యాలను మరుగుపరచడానికి చీకటి పడిన తర్వాత మృతదేహాన్ని డీ8 కెనాల్‌లోకి తోసేశారు.

ఈ నెల 5న కాలువలో శవం దొరకడంతో, ప్రమాదవశాత్తు పడి చనిపోయాడని నమ్మించేందుకు నిందితులు ప్రయత్నించారు. అయితే, పోలీసుల లోతైన విచారణలో లచ్చయ్య, శిరీషల ప్రవర్తనపై అనుమానం రావడంతో వారిని అదుపులోకి తీసుకుని విచారించగా అసలు నిజం బయటపడింది.విచారణలో బయటపడిన వాస్తవాలకు ఆధారాలు సేకరించిన పోలీసులు నిందితులు

గాదె లచ్చయ్య (మృతుడి తండ్రి),

గాదె శిరీష (మృతుడి భార్య)

ఉప్పరపల్లి కోటేశ్వర్ (సుపారీ హంతకుడు)

మహమ్మద్ అబ్రార్ (సుపారీ హంతకుడు)

కొలిపాక రవి (మధ్యవర్తి) లను ఆదివారం అదుపులోకి తీసుకున్నారు. నిందితుల వద్ద నుండి నేరానికి ఉపయోగించిన ఫోన్లు , బైక్ (టిఎస్ 02 ఎల్1367), 40,000/ నగదు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన నిందితులను హత్య కేసులో కోర్టులో హాజరపరిచి రిమాండ్ తరలించనున్నట్లు ఎసిపి విజయ్ కుమార్ తెలిపారు.

కేసును చాకచక్యంగా ఛేదించిన పోలీస్ అధికారులను ఉన్నతాధికారులు అభినందించారు.

## ఆర్ట్స్ కళాశాల అధ్యాపకుల విజ్ఞాన యాత్ర

### - ఒత్తిడికి ఉపశమనం, ఐక్యతకు బలమైన పునాది !

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 21 ప్రభాతవార్త :

హనుమకొండ సుబేదారిలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల అధ్యాపక బృందం ఆదివారం రామప్ప, లక్నవరం ప్రాంతాలకు విజ్ఞాన యాత్రను విజయవంతంగా నిర్వహించింది. నిత్యం తరగతి బోధన, పరిశోధన, పరిపాలనా బాధ్యతలతో మానసిక ఒత్తిడిని ఎదుర్కొనే అధ్యాపకులకు ఇది సానుకూల విశ్రాంతిని అందించే కార్యక్రమంగా నిలిచింది. కళాశాల ఫ్యాకల్టీ క్లబ్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ విజ్ఞాన యాత్ర ద్వారా అధ్యాపకుల మధ్య పరస్పర స్నేహభావం, సహకారం మరింత బలపడిందని కళాశాల వర్గాలు అభిప్రాయపడ్డాయి.

ఈ సందర్భంగా ఫ్యాకల్టీ క్లబ్ చైర్మన్ డాక్టర్ కరుణాకర్ రావు మాట్లాడుతూ, అధ్యాపకుల మానసిక ఆరోగ్యం, వృత్తిపరమైన ఉత్సాహం నిలబడాలంటే ఇలాంటి విజ్ఞాన యాత్రలు అవసరమని అన్నారు. విద్యాబోధన నాణ్యతను మెరుగుపర్చే దిశగా అధ్యాపకులు సృజనాత్మకంగా ఆలోచించేందుకు ఇలాంటి ఆటవిడుపు కార్యక్రమాలు దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు. సహజసౌందర్యం, చారిత్రక ప్రాధాన్యం కలిగిన ప్రాంతాలను సందర్శించడం వల్ల స్ఫూర్తి పెరిగి, తిరిగి తరగతులలోకి కొత్త ఉత్సాహంతో అడుగుపెట్టేందుకు వీలు కలుగుతుందని తెలిపారు.

ఈ విజ్ఞాన యాత్రలో మొత్తం 25 మంది అధ్యాపకులు పాల్గొని, పరస్పర అనుభవాలను పంచుకోవడంతో పాటు విద్యా, పరిశోధన అంశాలపై అనౌపచారిక చర్చలు నిర్వహించారు. బృందస్ఫూర్తి, ఐక్యతను పెంపొందించేలా ఈ కార్యక్రమం రూపుదిద్దుకుంది. భవిష్యత్తులో కూడా ఇలాంటి విజ్ఞాన యాత్రలను నిరంతరం కొనసాగించాలనే సంకల్పాన్ని కళాశాల ఫ్యాకల్టీ క్లబ్ వ్యక్తం చేసింది.

## నేటి జిల్లా ప్రజావాణి తాత్కాలికంగా రద్దు

### -జయశంకర్ భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



వరదలు, పరిశ్రమల్లో సంభవించే ప్రమాదాల వంటి అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మాక్ డ్రిల్ నిర్వహణలో జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో పాల్గొంటున్న నేపథ్యంలో నేడు సోమవారం నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.ప్రజల ప్రాణ భద్రతే ప్రధాన లక్ష్యంగా విపత్తు నిర్వహణపై అవగాహన, సమన్వయం పెంపొందించేందుకు ఈ మాక్ డ్రిల్ నిర్వహిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది ఈ కార్యక్రమంలో భాగస్వాములవ్వడం వల్ల ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రజలు సహకరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు.

## స్పార్క్ టెక్నో పాఠశాల విద్యార్థులు కరాటేలో గోల్డ్ మెడల్

దుగ్గొండి,డిసెంబర్ 21, ప్రభాతవార్త



కరాటే తో ఆత్మస్థైర్యాన్ని పెంపొంది స్తుందని పాఠశాల చైర్మన్ పోతరాజు రవి అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం విద్యార్థులను ఘనంగా సన్మానం చేశారు. హనుమకొండలో గిరిజన భవన్ లో ఇంటర్ స్టేట్ కరాటే ఛాంపియన్షిప్ పోటీల్లో మండల కేంద్రానికి చెందిన స్పార్క్ టెక్నో పాఠశాల విద్యార్థులు కరాటాలోని జూనియర్ కటాస్ విభాగాల్లో అ ఖిల్, ప్రణవ్,కార్తికేయ విద్యార్థులు గోల్డ్ మెడల్ సాధించారు. అమూల్య,విక్రం సిల్వర్ మెడల్స్ ను సాధించారు. సీనియర్ కటాస్ విభాగంలో అరవింద్, సాయి, శివ, సహస్ర బ్లాక్ బెల్ట్ లో కృషిక్ గోల్డ్ మెడల్, పవన్ తేజ సిల్వర్ మెడల్స్ ను సాధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణతో ఆడితే అనుకున్న గమ్యం చేరవచ్చు అన్నారు. క్రీడలతో మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. ప్రతి విద్యార్థి చదువుతోపాటు అన్ని రంగాల్లో ముందు ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ పోతరాజు అనిత, కరాటే మాస్టర్ నవీన్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉపాధిహామి పథకంలో గాంధీ పేరును తొలగించడం బాధాకరం

### -ఎం.పి బలరాంనాయక్

మహబూబాబాద్ టౌన్, డిసెంబర్21,ప్రభాతవార్త:

మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకంలో మహాత్మగాంధీ పేరును తొలగించడం బాధాకరమని మహబూబాబాద్ ఎం.పి పొరిక బలరాంనాయక్ అన్నారు. దీనికి నిరసనగా ఏఐసిసి పిలుపు మేరకు ఆదివారం స్థానిక గాంధీపార్కులో ఉన్న గాంధీజి విగ్రహం ఎదుట నాయకులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎం.పి మాట్లాడుతూ దేశంలో వలసలను నిరోధించడానికి బడుగు, బలహీన వర్గాల కోసం సంవత్సరంలో వంద రోజుల పాటు ఉపాధి కల్పించే విధంగా నాటి కాంగ్రెస్ పార్టీ ప్రధాని మన్మోహన్ సింగ్ ప్రవేశపెట్టి 90శాతం నిధులు కేంద్రప్రభుత్వం ఇవ్వగా నేటి బిజెపి ప్రభుత్వం కుట్రపూరితంగా గాంధీ పేరును తొలగించడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. తక్షణమే యాదావిధిగా గాంధీ పేరును చేర్చి స్వతంత్ర్య సమరయోధులకు తగిన గౌరవం ఇవ్వాలని లేనియెడల కేంద్రప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు. టిపిసిసి ఎస్టీసెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకటనాయక్, హెచ్.వెంకటేశ్వర్లు, రాజు, ఖలీల్, రవినాయక్, ఎడ్ల రమేష్, యాదవరెడ్డి, శంకర్‌నాయక్, గుట్టయ్య, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ హయంలోనే అవినీతి జరిగింది

ధర్మపురి,ప్రభాతవార్త



వరి కొనుగోళ్లలో అక్రమాలు జరిగాయని బారాస నాయకులు ఆరోపించడం హాస్యాస్పదంగా ఉందని, పదేళ్ల బి ఆర్ ఎస్ పాలనలోనే వరి కొనుగోళ్లలో అక్రమాలు జరిగాయని కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు సంగనభట్ల దినేష్ విమర్శించారు. ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆదివారం పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దినేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక గత రెండు సంవత్సరాల నుండి రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. గత బిఆర్ఎస్ పాలనలో రైతులు పండించిన ధాన్యాన్ని విక్రయించే విషయంలో రైస్ మిల్లర్లతో కుమ్మక్కై తప్ప తాలు పేరుతో తూకంలో కోతలు విధించారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక వరి తూకంలో ఎలాంటి కోతలు విధించకూడదని లక్ష్మణ్ కుమార్ ఆదేశించారని పేర్కొన్నారు. జైన సహకార సంఘం పరిధిలో వరి కొనుగోళ్లలో ఆరోపణలు రావడంతో మంత్రి లక్ష్మణ్ కుమార్ విచారణకు ఆదేశించారని, అధికారుల విచారణలో సహకార సంఘం సీఈఓ ను సస్పెండ్ చేయడం జరిగిందని పేర్కొన్నారు. అవినీతి గురించి మాట్లాడే అర్హత బిఆర్ఎస్ నాయకులకు లేదని, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, తాను మంత్రిగా ఉన్న సమయంలోనే ఓ పబ్లిక్ సమావేశంలో తమ బి ఆర్ ఎస్ నాయకులు ఎల్ ఓ సి ఇప్పించడంలో, ట్రాక్టర్ల సబ్సిడీ విషయంలో లబ్ధిదారుల నుండి కమిషన్లు వసూలు చేస్తున్నారని పేర్కొంటూ,తమ పార్టీ నాయకులు,కార్యకర్తలపై ఆగ్రహం వ్యక్తం చేసిన విషయాన్ని బిఆర్ఎస్ నాయకులు గుర్తుకు తెచ్చుకోవాలని అన్నారు. ప్రస్తుతం బిఆర్ఎస్ నాయకులకు ప్రజల్లో ఆదరణ లేకపోవడంతోనే కాంగ్రెస్పై తప్పుడు విమర్శలు చేస్తున్నారని, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వేముల రాజేష్, జక్కు రవీందర్, చిలుముల లక్ష్మణ్, సొల్ల నరేష్,అప్పం తిరుపతి. స్తంభం కాడి గణేష్, గుడ్ల రవీందర్, గాజు సాగర్, నేదునూరి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.




## ఉరి వేసుకుని యువకుడు ఆత్మహత్య

ధర్మపురి,ప్రభాతవార్త



ప్రేమించిన అమ్మాయి మోసం చేసిందని భావించిన ఓ యువకుడు తీవ్ర మనస్తాపం చెంది,ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలంలోని రామయ్య పల్లె గ్రామంలో చోటు చేసుకుంది.ధర్మపురి ఎస్సై మహేష్ తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి.రామయ్య పల్లి గ్రామానికి చెందిన కల్ల నవీన్ (24) అనే యువకుడు గతంలో ఉపాధి కోసం దుబాయ్ వెళ్లి,అక్కడి నుండి తిరిగి వచ్చి, హైదరాబాదులో పని చేసుకుంటూ నివాసం ఉంటున్నాడు. కాగా,పది రోజుల క్రితం నవీన్ తిరిగి రామయ్య పల్లె గ్రామానికి వచ్చాడు. అదే గ్రామానికి చెందిన ఒక యువతిని నవీన్ ప్రేమించగా, పెళ్లి చేసుకోవడానికి సదరు యువతి నిరాకరిస్తుందని తరచూ బాధపడేవాడు.అదే కారణంతో తీవ్ర మనస్తాపం చెందిన నవీన్ ఈనెల 20న ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.మృతుడి తల్లి కరుణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## గ్రామ అభివృద్ధికి సహకరించాలి

### -కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిని

### కలిసిన నాగంపేట నూతన సర్పంచ్

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గ్రామాభివృద్ధికి సహకరించాలని గంభీరావుపేట మండలం నాగంపేట నూతన బిజెపి సర్పంచ్ మద్దుల రాజిరెడ్డి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను కోరారు. సర్పంచ్ గా ఎన్నికైన అనంతరం ఆదివారం మంత్రిని కరీంనగర్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి గ్రామాభివృద్ధికి ఆర్థిక సహాయం అందించాలని కోరారు. సర్పంచ్ గా ఎన్నికైన సందర్భంగా మంత్రి రాజిరెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందించి గ్రామాభివృద్ధికి తోడ్పడుతానని మంత్రి సానుకూలంగా స్పందించినట్లు రాజిరెడ్డి ఈ సందర్భంగా తెలిపారు.

## క్యాన్సర్ వ్యాధితో యువకుడి మృతి

### -అంతక్రియలో మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి

మానకొండూర్,తిమ్మాపూర్, ప్రభాతవార్త :



మండలంలోని ఇంద్రనగర్ గ్రామానికి చెందిన బోయిని శ్రీనివాస్ (35) అనే యువకుడు క్యాన్సర్ వ్యాధితో ఆదివారం మృతి చెందాడు. అంత్యక్రియలో మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ పాల్గొన్నారు. ముందుగా మృతుడి కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఆరేళ్ల లోపు పిల్లలు ఉన్నారు. నిరుపేద కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## నూతనంగా ఎన్నికైన బిజెపి పాలక సభ్యులకు ఘన సన్మానం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



పంచాయతీ ఎన్నికలలో గంభరావుపేట మండలంలో నూతనంగా ఎన్నికైన పంచాయతీ సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులకు ఆదివారం ఘనంగా సన్మానించారు. మండల బిజెపి అధ్యక్షుడు కోడె రమేష్ అధ్యక్షతన మండల కేంద్రంలోని దత్త సాయి ఫంక్షన్ హాల్ లో కార్యక్రమాన్ని నిర్వహించగా మండల బిజెపి ఇంచార్జ్ ఆడెపు రవీందర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశ ఐక్యమత్యము వివరించి పార్టీ సేవలో పనిచేసిన వారికి గుర్తింపు లభిస్తుందని నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ఇదే స్పూర్తిని కొనసాగిస్తూ రానున్న ఎంపిటిసి జడ్పిటిసి ఎన్నికలలో కలిసికట్టుగా కృషిచేసి బిజెపి బలపరిచిన అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన ముస్తఫా నగర్ గ్రామ సర్పంచ్ బండ సుకన్య, నాగంపేట సర్పంచ్ మద్దుల రాజిరెడ్డి, పొన్నాలపల్లి గ్రామ సర్పంచ్ పొన్నాల మహేష్, కొత్తపల్లి ఉప సర్పంచ్ ప్రియాంక, వార్డు సభ్యులు దేవసాని కృష్ణ కృష్ణ కాంత్, దివ్య, ప్రత్యూష, మహేందర్, రాజు, భాషవేణి ఉమా, సత్యనారాయణ, సంతోష్ చారి, రేవతి, పరశురాములు, మహేష్ యాదవ్, రంగు దేవరాజు, దండు పరశురాములు, కోల మల్లేశం, పొన్నలపల్లి భవిష్య, నరేష్, రాకేష్, నవీన్ కృష్ణ తిరుపతి, మధు, సంతోషి, శ్రీనివాస్, బాలమణి, ముడికే దేవవ్వ, ఒరుగంటి ఎల్లం లతోపాటు మండల స్థాయి బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కరాటే తరగతులు ప్రారంభం

నల్లబెల్లి, డిసెంబర్ 21, ప్రభాతవార్త

నల్లబెల్లి మండల కేంద్రంలోని ఆదివారం కరాటే తరగతులు ప్రారంభమయ్యాయి. మండల కేంద్రానికి చెందిన పప్పు విజయ్ కుమార్ హనుమాన్ కరాటే తరగతుల పేరుతో ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంపూర్ణ ఆరోగ్యంతో పాటు దేహ దారుఢ్యానికి వ్యాయామంతో పాటు కరాటే ఎంతగానో ఉపయోగపడుతుంది అన్నారు. అదేవిధంగా స్వ రక్షణ కూడా లభిస్తుందన్నారు. ఈ కరాటే తరగతులకు విద్యార్థులను అధిక సంఖ్యలో పాల్గొనే విధంగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని ఆయన కోరారు. తరగతులు ఉదయము 5:30 నుండి 7 గంటల వరకు ప్రతిరోజు కొనసాగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో కరాటే పూర్వ విద్యార్థులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రుద్రంగి శివారులోని మానాల ఘాట్ రోడ్డు వద్ద బోల్తాపడిన వడ్ల లారీ

### -ప్రమాదవశాత్తు టిప్పర్ బోల్తా

రుద్రంగి ప్రభాత వార్త:



రుద్రంగి మండలం మానాల ఘాట్ రోడ్డులో సీమర్ల వద్ద ధాన్యం తరలిస్తున్న లారీ ఆదివారం సాయంత్రం ప్రమాదవశాత్తు బోల్తా పడింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం రుద్రంగి మండలం చింతమణితండా గ్రామంలో సహకార సంఘం ఆధ్వర్యంలో వడ్లు కొనుగోలు చేసి కరీంనగర్ రైస్ మిల్లుకు తరలిస్తుండగా మానాల ఘాట్ రోడ్డులో సీమర్ల వద్ద టీఎస్ 28 టి 9888 నెంబరు గల లారీ ప్రమాదవశాత్తు బోల్తా పడిందన్నారు. ప్రమాదంలో డ్రైవర్ కు స్వల్ప గాయాలైయ్యాయని తెలిపారు. గతంలో ఇదే స్థలంలో చాలాసార్లు ఇలాంటి ప్రమాదలు చోటు చేసుకున్నాయి. మూల మలుపు వద్ద ఎలాంటి ప్రమాద సూచిక బోర్డులు లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రమాదం జరిగే చోటు సూచిక బోర్డు ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

## అనారోగ్యంతో పురుగుల మందు త్రాగి వృద్ధుని మృతి

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలం గంగారం గ్రామానికి చెందిన పోలు రాజయ్య(74) అనే వృద్ధుడు పక్షపాతంతో పాటు బిపి, షుగర్ వ్యాధితో బాధపడుతూ ఇబ్బంది పడుతుండేవాడని, జీవితం విరక్తి చెంది శనివారం తెల్లవారు జామున పురుగుల మందు త్రాగాడని, గమనించిన కుటుంబ సభ్యులు 108 వాహనం ద్వారా వరంగల్ ఎంజీఎం తరలించే సరికి మృతి చెందాడు. భార్య సరోజన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఆవుల తిరుపతి తెలిపారు.

### రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే దొంతి

నర్సంపేట, డిసెంబర్ 21, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కలిసి పలు అంశాలు, అభివృద్ధి పనులపై చర్చించారు. ముఖ్యమంత్రి ప్రత్యేక నిధుల నుండి 30 కోట్లు మంజూరు అయినట్లు, అతి త్వరలో జీఓ జారీ చేయనున్నట్లు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తెలిపారు.

### పాస్ పోర్ట్ పోయింది

కొత్త ఇల్లు నిర్మాణం కొరకై పాత ఇల్లు కూల్చివేసే క్రమంలో తేదీ 06.10.2025 న పాస్ పోర్ట్ (నంబర్ K2577446) పోయింది. ఇట్టి విషయమై మల్యాల పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేయడం జరిగింది. పాస్ పోర్ట్ ఎవరికైనా దొరికి తేకంటే అరుణ్ తండ్రి పేరు కంటే నారా యణ, ఇంటి నంబర్ 39, పోతారం గ్రామం, మండలం మల్యాల, జగిత్యాల జిల్లా, సెల్: 817910 3574లో సంప్రదించగలరు.

# లయనిజం సేవా స్ఫూర్తికి ప్రతీకగా రీజియన్ కాన్ఫరెన్స్

**కోరుట్లలో అంగరంగ వైభవంగా ముగిసిన లయన్స్ ఇంటర్నేషనల్ రీజియన్ మీట్**

**ప్రజాకవి జయరాజ్ కవితా గానంతో భావోద్వేగానికి లోనైన సభికులు**



**కోరుట్ల, ప్రభాతవార్త :** లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320బి, రీజియన్–జు॥, 2025–26 సంవత్సరానికి సంబంధించిన రీజియన్ కాన్ఫరెన్స్ ఆదివారం కోరుట్ల పట్టణంలోని జీజీఆర్ గార్డెన్స్‌లో అంగరంగ వైభవంగా నిర్వహించారు. లయనిజం యొక్క మూల సూత్రమైన సేవే లక్ష్యం అనే భావనకు ప్రతీకగా ఈ కార్యక్రమం అత్యంత విజయవంతంగా ముగిసింది. సమాజంలో అవసరమైన చోట సహాయం అందించడం, మానవతా విలువలను కాపాడటం, నాయకత్వ లక్షణాలను పెంపొందించడం అనే లయన్స్ ఇంటర్నేషనల్ లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లే దిశగా ఈ రీజియన్ కాన్ఫరెన్స్ ఒక దృఢమైన వేదికగా నిలిచింది. ఈ కార్యక్రమానికి రీజియన్ చైర్పర్సన్ లయన్ గుంటుక సురేష్ బాబు ఎంజేఫ్ అధ్యక్షత వహించగా, ఫస్ట్ లయన్ లేడీ ఆఫ్ ద రీజియన్ లయన్ గుంటుక ప్రసన్న రాణి ఎంజేఫ్ దీపప్రజ్వలన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రజాకవి, కాళోజీ సాహితీ పురస్కార గ్రహీత జయరాజ్ తన కవితా గానంతో సభను భావోద్వేగపూరితంగా మార్చారు. సమాజ సమస్యలు, మానవ సంబంధాలు, సేవా విలువలను ప్రతిబింబించే ఆయన కవితలు లయనిజం తత్వానికి అద్దం పట్టినట్లుగా నిలిచాయి. ఈ కార్యక్రమం లో ఎల్ఎన్ నాదిపెల్లి వెంకటేశ్వర రావు, పీఎంజేఫ్ మోర బద్రేశం లయన్ గుంటుక చంద్రప్రకాశ్, అనంతుల శివప్రసాద్, సింగిరెడ్డి వాసుదేవ రెడ్డి, గాలిపెల్లి వెంకట్, ఆడెపు మధు పోతని ప్రవీణ్ కుమార్, డా. జి. దిలీప్ రావు, అజయేందర్ రావు గంద్ర, ప్రకాష్ కల్వార్, పోలీస్ శ్రీనివాస్, అల్లాడి ప్రవీణ్, చాప కిషోర్, అలిమిల్ల ఉషా కిరణ్, వడ్డేపల్లి శ్రీనివాసన్, మంచాల జగన్ కుందారపు మహేందర్, అన్నం అనిల్, కొమ్ముల జగపతి రెడ్డి, దండమ్రాజ్ స్వరాజ్, కుందారపు ప్రేమలతలు పాల్గొన్నారు.

## సర్పంచ్ దాసును సన్మానించిన గంగపుత్ర సంఘ సభ్యులు

**మేడిపల్లి, ప్రభాతవార్త :**

మేడిపల్లి గ్రామంలో నూతనంగా ఎన్నికయిన సర్పంచ్ మకిలి దాసు, ఉప సర్పంచి తోపారపు అర్జున్, వార్డ్ మెంబర్స్ లను గంగపుత్ర సంఘ సభ్యులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవి వున్నా లేకున్నా ప్రజలతో మమేకమయ్యే నాయకుడు సర్పంచు గా ఎన్నిక కావడంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమం లో గంగపుత్ర సంఘం అధ్యక్షులు గడిలా గంగాధర్, ఉపాధ్యక్షులు దేశవేనీకృష్ణ, సభ్యులు తోపారపు శంకర్ ,జిల్లా గంగారాం, ఆర్మూరి శ్రీనివాస్, సాతరపు శంకర్ ,సాతరపు గంగారాం, పెద్దవేని గంగాధర్,



మహిళ అధ్యక్షురాలు జిల్లా రమ్య , ఉపాధ్యక్షురాలు దేశవేణి రమ్య ,తోపారపు రేఖ,ఆర్మూరి సూరమ్మ, గంగపుత్ర కుల పెద్దమనుషులు, మహిళా సభ్యులు పాల్గొన్నారు..

# మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో గాంధీజీ పేరు తొలగించడం దారుణం

**మంగపేట డిసెంబర్21, ప్రభాతవార్త.**

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు ఈరోజు మంగపేట మండల కేంద్రం లో రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోకన్న సూచనల మేరకు, మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ పేరు తొలగించడం పట్ల నిరసన వ్యక్తపరిచిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య మాట్లాడుతూ మహాత్మా గాంధి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అనే స్కీమ్ ప్రతిపాదించి 20 సంవత్సరాలు అవుతుంది ఇప్పటికిప్పుడు స్వతంత్ర సమరయోధుని పేరును ఏ బిల్లు ప్రవేశపెట్టకుండా ఏ ఆలోచన తో పేరును తొలగించాలి అని బీజేపీ ప్రభుత్వం ఆలోచన చేస్తున్నారో అర్థం కానీ పరిస్థితి చివరికి ఈ పథకం నే తీసెయ్యాలి అనే ఆలోచన తో మోడీ ప్రభుత్వం ఉన్నట్లు క్లియర్ గా తెలుస్తుంది, అదేవిధంగా జి రామ్ జీ చట్టం ద్వారా 125 రోజులు పని ని కల్పిస్తాం అని పైకి చెప్పి కనీసం 50 రోజులు కుడా ఇవ్వలేని బీజేపీ ప్రభుత్వం గాంధీ వర్సెస్ రాముడు అన్నట్లు గా రాజకీయం చేస్తున్నా బీజేపీ పార్టీ పద్ధతి మార్చుకోవాలి అని తెలియజేస్తూ కాలం అనుకులించని పరిస్థితి లో కరోనా కాలంలో కావొచ్చు గడ్డు పరిస్థితి లో కావొచ్చు నిరుపేద



కుటుంబాలకు ఉపాధి హామీ పథకం తోనే పూట గడిచిన పరిస్థితి వుంది అని వివరిస్తూ, అణగారిన వర్గాల పై జరుగుతున్న ఈ దాడి పై ప్రజా పక్షనా కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుంది అని బీజేపీ తమ వైఖరిని మార్చుకోవాలి అని ఈ సందర్భంగా డిమాండ్ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమం లో జిల్లా ప్రచార కమిటీ చైర్మన్ పూజారి సురేందర్ బాబు, జిల్లా కార్యదర్శి మాసిరెడ్డి వెంకట్ రెడ్డి,జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు పెద్ది నర్సింహారావ్, మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి కారుపోతుల నర్సయ్య, బీసీ సెల్ మండల అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ, మాజీ జడ్పీటీసీ సిద్ధంశెట్టి వైకుంఠం, మేడిపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న రాష్ట్ర మంత్రి సీతక్క

**మంగపేట డిసెంబర్21, ప్రభాతవార్త.**

నూతన సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య. మంగపేట మండల కేంద్రం లోని సీఎస్ఐ చర్చి వద్ద ప్రజలు గత ఎన్నికల ప్రచారం లో భాగంగా స్థానిక నాయకులచే ప్రచారంలో పాల్గొన్న మంత్రి సీతక్కని సీసీ రోడ్డు కావాలని అడుగగా మంజూరు చేసి ఆదివారం సీసీ రోడ్డు ను ప్రారంభించినట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి,జిల్లా ప్రచార కమిటీ చైర్మన్ పూజారి సురేందర్ బాబు, జిల్లా కార్యదర్శి మాసిరెడ్డి వెంకట్ రెడ్డి,జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు పెద్ది నర్సింహారావ్,మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి కారుపోతుల నర్సయ్య, బీసీ సెల్ మండల అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ, మాజీ జడ్పీటీసీ సిద్ధంశెట్టి వైకుంఠం,మేడిపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.






## కేంద్ర మంత్రి బండి సంజయ్ సమక్షంలో బిజెపిలో చేరిన నాయకులు

**కథలాపూర్ ప్రభాతవార్త**



నూతనంగా ఎన్నికైన కథలాపూర్ మండలం లోని దుంపేట గ్రామ సర్పంచ్ మల్యాల రమేష్, ఉపసర్పంచ్ లు ఆదివారం రోజున కరీంనగర్ లో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సమక్షంలో బీఆరెస్ పార్టీ నుండి బీజేపీ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు వేసి,శాలువాలతో ఘనంగా సన్మానించారు. పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని రమేష్ తెలిపారు. రాబోయే ఎంపీటీసీ, జెడ్పిటిసీ ఎన్నికల్లో బీజేపీ గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ కథలాపూర్ మండల శాఖ అధ్యక్షులు మల్యాల మారుతి,కోడిపెల్లి గోపాల్ రెడ్డి,గాంధారి శ్రీనివాస్,రాచమడుగు వెంకటేశ్వర్రావు,రవీందర్ రెడ్డి, మల్లయ్య,దండిక లింగం, చెన్నవనేని రాజేందర్, నూకల అజయ్,ఆకుల శ్రీకాంత్, చంద్రశేఖర్, దొప్పల సతీష్, యాటకార్ల నవీన్,వంశీ, రాజు,సుద్దాల పవన్,ఔట్ల సాగర్,దుబ్బాక అజయ్,అవినాష్, రంజిత్, శివసేన, హిందూ యువసేన సభ్యులు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## లోకా అదాలత్‌లో 607 కేసులు పరిష్కారం

**కోరుట్ల, ప్రభాతవార్త :**




కోరుట్ల కోర్టులో జాతీయ లోక్ అదాలత్ ను కోరుట్ల జడ్జి కె. పావని ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ లోక్ అదాలత్ ద్వారా 607 కేసులు రాజీ కాగా అందులో 466 పిటి, 161 సివిల్ అండ్ క్రిమినల్ కేసులు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో ఏజిపి రాజేష్ ఖన్నా, న్యాయవాదులు పాల్గొన్నారు.

## వెంకటాచారి కుటుంబానికి సర్పంచ్ సుమలత ఆర్థిక సహాయం

**గోవిందరావుపేట ప్రభాతవార్త.**

పసర గ్రామం అభ్యుదయ కాలనీలో, అనారోగ్యం బరిన పడిన వెంకటా చారి కుటుంబానికి ఆదివారం పసర సర్పంచ్ భుఖ్య సుమలత, ఉప సర్పంచ్ సప్పిడి సంజనలు ఆర్థిక సహాయం అందించారు. అనంతరం కుటుంబ సభ్యులతో వెంకటాచారి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. నగదు తో పాటు 25 కేజీల బియ్యం ఒక ఇంటిపైన కప్పే ఒక కవర్ ను కుటుంబ సభ్యులకు అందించి తమఔదార్యాన్ని చాటుకున్నారు. ధైర్యంగా ఉండాలని తాము అండగా ఉంటామని భరోసా కల్పించారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: ధర్మపురి మండలం తిమ్మాపూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాధవరం కృష్ణారావు ఆండాళ్ దేవి జ్ఞాపకార్థం వారి కుమారుడు మాధవరం విష్ణు ప్రకాశరావు (అమెరికన్ తెలుగు అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు) జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో కాంపౌండ్ వాల్, ఆర్వో ప్లాంట్, పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవ శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్రీదేవి జువ్వాడి కృష్ణారావు అదనపు కలెక్టర్ రాజా గౌడ్ డిఇఒ రాము, ఎమ్మార్వో శ్రీనివాస్,మండల స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాల ద్వారానే ప్రజల్లో గుర్తింపు లభిస్తుంది.సమాజ అభివృద్ధి లో దాతల పాత్ర చాలా కీలకం.మన సమాజం ముందుకు సాగాలంటే ప్రభుత్వ విధానాలతో పాటు, వ్యక్తుల సేవాభావం



కూడా చాలా అవసరం. ప్రపంచ వ్యాప్తంగా పోలియో వ్యాధి నిర్మూలన లో రోటరీ క్లబ్ పాత్ర అతి ముఖ్యమైనది..విదేశాల్లో ఉండే స్థానికులు స్థానిక సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని కోరారు.

# నేడే 17 గ్రామాల్లో సర్పంచ్‌ల ప్రమాణస్వీకారం

**-గ్రామ పంచాయతీల వద్ద ముమ్మర ఏర్పాట్లు**

**-స్పెషల్ ఆఫీసర్ల ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం**

వేములవాడ రూరల్ ప్రభాతవార్త: ఇటీవల మూడు విడతల్లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించిన నూతన సర్పంచులు, వార్డు సభ్యులు సోమవారం తమ పదవి బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ మేరకు వేములవాడ రూరల్ మండలంలోని 17 గ్రామాలకు ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు నేడు నిర్వహించే ప్రత్యేక కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ల సమక్షంలో నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం చేయనుంది. ఉదయం 9 గంటల నుంచి ప్రమాణ స్వీకరణ కార్యక్రమం ప్రారంభమవుతుంది. ఎన్నికల ఫలితాల అనంతరం గ్రామాల్లో రాజకీయ సందడి కొంత తగ్గినప్పటికీ, పదవీ బాధ్యతలు చేపడుతుండ్నటతో నేడు మళ్ళీ గ్రామాల్లో ఉత్సాహం నెలకొంది. కార్యాలయాలను మామిడి తోరణాలు, పూలతో అలంకరించి పండుగ



వాతావరణాన్ని తలపింపజేస్తున్నారు.

**అధికారుల పర్యవేక్షణ**

నూతన పాలకవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించేందుకు ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించింది. వీరి ఆధ్వర్యంలో మొదటగా వార్డు సభ్యులు, ఆపై సర్పంచుల ప్రమాణ స్వీకారం, అనంతరం ఉప సర్పంచ్ ప్రమాణ స్వీకృగ్రామ అభివృద్ధిలో భాగస్వాములవుతామని, నిబంధనలకు కట్టుబడి పని చేస్తామని అభ్యర్థులతో అధికారులు ప్రతిజ్ఞ చేయించనున్నారు.

# నేడు కొలువుదీరనున్న కొత్త పాలకవర్గాలు

**నేటితో ముగియనున్న ప్రత్యేక అధికారుల పాలన**

చందుర్తి ప్రభాతవార్త:





సర్పంచ్ అంటేనే పెద్ద ప్రోటోకాల్, రాష్ట్రపతి గ్రామానికి వచ్చిన మొదటి ప్రోటోకాల్ సర్పంచ్ కుర్చీకే ఉంటుంది. 23 నెలలు అంటే దాదాపు రెండు సంవత్సరాలుగా గ్రామ పంచాయతీల పాలక వర్గాలు లేక పల్లె ప్రగతి కుంటు పడింది. ఇన్ని రోజులు పోటీ చేసేందుకు ఆశావాహులు ప్రణాళికలు వేసుకుని చివరకు పోటీలో నిలిచారు. ఏ ఒక్క నిధులు రాక నిస్తేజంలో ఉన్న గత సర్పంచులు కూడా అప్పులు చేసి మరీ మళ్లీ పోటీలో నిలిచారు. గెలిచిన వారు కూడా ఉన్నారు. ఒక్కసారి సర్పంచు అయితే చాలు తరం వరకు సర్పంచ్ సాబ్ అని పిలిపించుకునేందుకు ఉవ్విళ్లూరుతూ పోటీ చేశారు. జడ్పిటిసి, ఎంపి పిలుగా, ఎంపీటీసీలుగా చేసిన వారు కూడా సర్పంచు పదవికి పోటీ పడ్డారు అంటే ఆ పదవికి ఎంత విలువ ఉందనేది అర్థం. అవుతుంది. ఒక్కో గ్రామంలో సుమారు అనధికారికంగా రూ.50 లక్షల వరకు ఖర్చుచేసినట్లు తెలుస్తుంది. పదవీ వ్యామోహం అం టే లక్షలు కోట్లు దాటుతుంది.

**చందుర్తి మండలంలో ఇలా..**

సర్పంచ్, ఉపసర్పంచు, వార్డు సభ్యుల ఎన్నికల ప్రక్రియ ఉత్కంఠగా సాగింది. చివరకు పాలకవర్గం ఎన్నికలు ముగిశాయి. సోమవారం పంచాయతీల్లో ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఇక పల్లె పాలకవర్గం కొలువుదీరనుంది. మండలంలో సర్పంచుగా, ఉప సర్పంచుగా నిర్వహణ సాఫీగా సాగింది. మొదటి దశలో చందుర్తి మండలంలో జరిగిన ఎన్నికల్లో సర్పంచు, ఉపసర్పంచు, వార్డు సభ్యుల ఎన్నిక జరిగింది. దీంతో రెండు సంవత్సరాల కాలంలో కొత్తగా పల్లెలకు పాలకవర్గం రానుంది.ప్రమాణ స్వీకరం చేయనున్న సర్పంచ్, ఉప సర్పంచ్ లుమండలంలోని అనంతపల్లి సర్పంచుగా చిలుక బాబు ఉపసర్పంచుగా సలేంద్ర శ్రీనివాస్, ఆశిరెడ్డిపల్లి సర్పంచుగా బొజ్జ మల్లేశం, ఉప సర్పంచుగా మూల మహేందర్, బండపల్లి సర్పంచుగా కట్కం మల్లేశం ఉప సర్పంచుగా పల్లపు ఇసాక్, చందుర్తి సర్పంచుగా పులి సత్యం, ఉపసర్పంచుగా బత్తుల క్రాంతి, దేవుని తండా సర్పంచుగా భూక్య మోహన్, ఉప సర్పంచుగా నూనావత్ బిక్యా నాయ క్, జోగాపూర్ సర్పంచుగా మహ్మద్ షహనాజ్, ఉప సర్పంచుగా గంట మల్లేశం. కట్ట లింగంపేట సర్పంచుగా అవారు రమేష్, ఉప సర్పంచుగా యేల్ల దశరథం, కిష్టంపేట సర్పంచుగా మొకినపల్లి దేవరాజు, ఉపసర్పంచుగా అంబిరి మంజుల, కొత్తపేట సర్పంచుగా ఉరడి నర్సయ్య, ఉపసర్పంచుగా పిట్టల రాజు, లింగంపేట సర్పంచుగా కొక్కుల నరేష్, ఉప సర్పంచుగా ఆకుల ఎల్ల య్య, మల్యాల సర్పంచుగా మందాల శారద, ఉప సర్పంచుగా ఆనపర్తి నరేష్ మర్రిగడ్డ సర్పంచ్ గా దూది మనీషా, ఉప సర్పంచ్గా ఎరెడి ప్రవీణ్, మూడపల్లి సర్పంచుగా చిలుక మల్లేశ్వరి, ఉప సర్పంచ్ గా వటెంల రవి, నర్సంగాపూర్ సర్పంచిగా మరాఠి మల్లీక్ ఉప సర్పంచ్ గా పూడురి జీవన్ రెడ్డి, రామన్నపేటసర్పంచ్ గా పోతరాజు భారతి, ఉప సర్పంచ్ గా బాసోజి వేణు, రామరావుపల్లి సర్పంచ్ గా నరగుల వాణి, ఉప సర్పంచ్ గా గుండెకర్ల రాములు, సనుగులసర్పంచ్ గా బోడిగె లావణ్య, ఉపసర్పంచ్ గా శనివారపు స్వామి, తిమ్మాపూర్ సర్పంచ్ గా కాపిల్ల శంకర్, ఉప స సన్పంచ్ గా ఎడ్ల హరీష్, ఎన్గల్ సర్పంచ్ గా ఆశినిపర్తి శోభరాణి ఉప సర్పంచ్ గా మ్యాకల జలేందర్ ఎన్నికయ్యారు. వీరితో పాటు వార్డు సభ్యులతో కూడుకున్న పాలకవర్గం ఈ నెల 22న ప్రమాణ స్వీకారం చేయనుంది. నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారానికి గ్రామ పంచాయతీలు ముస్తా బయ్యాయి.

# శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాల్లో ధనుర్మాసం ఉత్సవాలు

చందుర్తి : ప్రభాతవార్త



చందుర్తి మండలం మల్యాల, బండపల్లి గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాల్లో ధనుర్మాసం మాసం సందర్భంగా ఆదివారం ప్రత్యేక పూజలను నిర్వహించారు. ధనుర్మాసం సందర్భంగా ప్రతీ రోజు ఆలయంలో సుప్రభాత సేవ కాలంలో ఆలయ అర్చకులు కొడమగుళ్ల శ్రీకాంతాచార్యులు, కందాలై రమణాచార్యుల ఆధ్వర్యంలో తిరుప్పావై పాశురములు ప్రబంధకాన్ని పఠిస్తున్నారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలను నిర్వహించారు.

# సింగరేణి ఆవిర్భావ దినోత్సవం రద్దు చేయడం అన్యాయం

**బ్రాంచి ఉపాధ్యక్షులు వేలబోయిన సుజేందర్**

భూపాలపల్లి, డిసెంబర్ 21, ప్రభాతవార్త



సింగరేణిలో నిధుల కొరత నెపంతో ఈ నెల 23న ఏరియా లెవల్లో జరిపే సింగరేణి ఆవిర్భావ దినోత్సవాన్ని యాజమాన్యం రద్దు చేయడం అన్యాయమని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బి ఎం ఎస్ భూపాలపల్లి బ్రాంచి ఉపాధ్యక్షులు వేలబోయిన సుజేందర్ తీవ్రంగా ఖండించారు. ఆదివారం పట్టణంలోని బ్రాంచ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ వేడుకలు నిర్వహించుటకు తక్కువ బడ్జెట్ మంజూరు చేసిందని, దీనిపై కార్మికులు చాలా ఆగ్రహంగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. కార్మికులు కష్టపడి లాభాలు తెస్తుంటే, తమ పండుగ లాంటి సింగరేణి ఆవిర్భావ దినోత్సవాన్ని జరపకుండా, రాజకీయ నాయకుల మెప్పుల కోసం సింగరేణి నిధులను దుబారా చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు. పెద్ద మొత్తంలో నిర్వహించాల్సిన కార్యక్రమాలను నిధుల కొరతతో ఎలా నిర్వహిస్తారో వేచి చూడాలని ఆయన పేర్కొన్నారు. సింగరేణి యాజమాన్యం, కార్మికుల శ్రేయస్సు కోసం వెచ్చించాల్సిన నిధులను ప్రభుత్వ అవసరాలకు , మంత్రుల మెప్పుకోసం, ఫుట్బాల్ ఆటల కోసం వెచ్చించి, సింగరేణి కార్మికుల ఆత్మగౌరవ పండుగలాంటి ఆవిర్భావ దినోత్సవాన్ని నిధుల కొరతతో నిర్వహించలేమని చెప్పడం సింగరేణి అస్తిత్వానికి ఆటంకంగా ఉందని యాజమాన్య వైఖరి విడ్డూరంగా ఉందన్నారు. సింగరేణి పరిసర ప్రాంతాల అభివృద్ధి కోసం, నూతన బొగ్గు గనుల కోసం భూనిర్వాసిత ప్రాంతాల అభివృద్ధి కోసం వెచ్చించాల్సిన సింగరేణి నిధులను యాజమాన్యం తన ఇష్టానుసారంగా మళ్లించడం సమంజసం కాదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి యాజమాన్యం అనుసరిస్తున్న ఈ విధానాల పట్ల సింగరేణి కార్మికులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని ఆయన హెచ్చరించారు. సింగరేణి యాజమాన్యం వెంటనే సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గతంలో మాదిరిగా ఘనంగా నిర్వహించడం కోసం తగినన్ని నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం. అంతే కాకుండా ఇప్పటినుండైనా యాజమాన్యం సింగరేణి నిధులను దుబారా చేయడం మానుకొని, కార్మికుల్లో ఉన్న అసంతృప్తిని తొలగించి, పారిశ్రామిక సంబంధాలను మెరుగుపరచాలని వేలబోయిన సుజేందర్ సింగరేణి యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాసకట్ల నర్సింగరావు, పొంద్రాల మల్లయ్య , కడారి శంకర్, నారాయణ, శీలం రాజు, ఓరం లక్ష్మణ్ ,అల్లం శ్రీనివాస్, భాస్కర్, శ్రీరాములు , రాజు ,సాగర్ ,కొత్తూరు మల్లేష్ ,పని రమేష్ ,బత్తుల స్వామి, పునీత్ రావు, ప్రవీణ్, అడప రాజు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు తల్లిదండ్రుల చేతుల్లోనే

### ప్రముఖ సైకాలజిస్ట్ అడ్డిగ శ్రీనివాస్







**మెట్ పల్లి అర్బన్, ప్రభాతవార్త :** విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు తల్లిదండ్రుల చేతుల్లోనే ప్రముఖ సైకాలజిస్ట్, పేరెంటింగ్ కోచ్ అడ్డిగా శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆదివారం బ్రూక్లిన్ గ్రామర్ హై స్కూల్ ఆధ్వర్యంలో విద్యార్థుల పట్ల తల్లిదండ్రుల బాధ్యతపై అవగాహన సదస్సు ను పట్టణంలోని వి ఆర్ ఎం గార్డెన్లో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రముఖ సైకాలజిస్ట్, శ్రీనివాస్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పిల్లలతో తల్లిదండ్రులు స్నేహితులుగా ఉండాలని తెలిపారు. తల్లిదండ్రులు పిల్లలకు తగిన సమయాన్ని ఇవ్వాలని సూచించారు, ప్రతి విషయాన్ని స్నేహితునికి వివరించిన విధంగానే వివరించి వారితో స్నేహితునిగా మెదలాలని కోరారు. పిల్లలకు మొబైల్ ఫోన్ ను దూరంగా ఉంచే విధంగా వారికి అర్థమయ్యే విధంగా సూచించి మొబైల్ ఫోను దూరం ఉంచేలాగా వారిని సొంత నిర్ణయాన్ని తీసుకునే విధంగా తయారు చేయాలని తెలిపారు. పిల్లలకు చదువు పట్ల ఆసక్తి కలిగేలా మనం కూడా వారితోపాటు ఏదో ఒక పుస్తకాన్ని చదివినట్లయితే వారు కూడా పుస్తకాలు చదవడం కాని రాయడం గాని మన సాంప్రదాయాలను పాటిస్తారని సూచించారు. పిల్లలు స్కూల్ నుండి రాగానే హోమ్ వర్క్ చేయమని ఒత్తిడి చేయకుండా వారికి తగిన సమయాన్ని ఇచ్చి అనంతరం వారికి హోంవర్క్ చేసే విధంగా అలవాటు చేసే ప్రయత్నం చేయాలని విద్యార్థులు తల్లిదండ్రులకు సూచించారు. పిల్లలు ఏది అలవాటుపరచుకోరు మన చేసే పనుల వల్ల వాళ్లు మనల్ని చూసి నేర్చుకునే విధంగా తయారవుతారని శ్రీనివాస్ తెలిపారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ బుర్ర ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ.... విద్యార్థిని విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుపై వారి కుటుంబ సభ్యులు ఉన్నత చదువులు చదివించడానికి గల్ఫ్ దేశాలకు వెళ్లి అహర్నిశలు కష్టపడి విద్యార్థుల భవిష్యత్తు కోసం గల్ఫ్ దేశాలకు వలస వెళ్లి వారికోసం ఉన్నత చదువులకై అహర్నిశలు కష్టపడుతున్న కుటుంబ సభ్యులకు బ్రూక్లిన్ పాఠశాల ఉపాధ్యాయులు కష్టపడుతూనట్లు కరెస్పాండెంట్ ప్రసాద్ గౌడ్ తెలిపారు. మీ పిల్లల ఉజ్వల భవిష్యత్ బ్రూక్లిన్ గ్రామర్ హై స్కూల్ ఎప్పుడు ముందుంటుందని విద్యార్థిని తల్లిదండ్రులకు హామీ ఇచ్చారు. పేరెంట్ అవగాహన సదస్సు కు తల్లిదండ్రులు భారీగా వచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు ప్రిన్సిపల్ ప్రసాద్ గౌడ్. విద్యార్థుల తల్లిదండ్రులు ప్రముఖ సైకాలజిస్ట్ అడ్డిగ శ్రీనివాస్ సలహాలు, సూచనలు స్వీకరించాలన్నారు. తద్వారా మీ పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు తోడ్పడతాయని పేర్కొన్నారు. అనంతరం స్కూల్ కరస్పాండెంట్, ప్రసాద్ గౌడ్, బుర్ర జయ లక్ష్మి, తోపాటు ఉపాధ్యాయులు, సిబ్బంది శ్రీనివాస్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ప్రముఖ సైకాలజిస్ట్ అడ్డిగ శ్రీనివాస్ అవగాహన సదస్సు తో పాటు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్ లతోనే సత్వర న్యాయం

### సీనియర్ సివిల్ జడ్జి నాగేశ్వర్ రావు



**మెట్ పల్లి కల్చరల్,ప్రభాత వార్త:** లోక్ అదాలత్, మధ్యవర్తిత్వ కేంద్రాల ద్వారానే కక్షిదారులకు సత్వర న్యాయం అందుతుందని సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు అన్నారు. ఆదివారం మండల న్యాయ సేవధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కోర్టు కేసుల్లో దీర్ఘాకాలికాంగ పోరాడటం వల్ల కాలయాపన తప్పా, సత్వర న్యాయం జరిగే అవకాశాలు లేవన్నారు. కక్షిదారులు ఇద్దరూ ఒక్కో మెట్టు తగ్గి, సమస్యని రాజీమార్గంలో పరిష్కరం చేసుకోవడం వల్ల సమన్యాయం జరిగే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా పిల్లలు ఉన్న దంపతులు విడిపోవడం కన్నా కలిసి ఉండటానికి ప్రయత్నించాలని సూచించారు. ఈ సమావేశంలో జూనియర్ సివిల్ జడ్జి నారం అరుణ్ కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్, ఏపీపి జి. ప్రణయ్, ఎజిపి హఫీజ్, సీఐ అనిల్ కుమార్, ఎస్సైలు కిరణ్ కుమార్, అనిల్, రాజు లోక్ అదాలత్ సభ్యులు వడ్డేపల్లి శ్రీనివాసన్, జేడి సుధాకర్, జిల్లా వెంకటేశ్వర్లు, కోటగిరి వెంకట స్వామి, మీడియాషన్ కో ఆర్డినేటర్లు ఒజ్జెల శ్రీనివాస్, బక్కూరి రమేష్ మరియు బార్ అసోసియేషన్ సభ్యులు ఉన్నారు. 342 కేసుల పరిష్కరం ఆదివారం జరిగిన లోక్ అదాలత్ లో మొత్తం 342 కేసులు పరిష్కరించినట్టు సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు మరియు జూనియర్ సివిల్ జడ్జి నారం అరుణ్ కుమార్ లు తెలిపారు. సీనియర్ సివిల్ కోర్టులో 12, జూనియర్ సివిల్ కోర్టులో 273 మరియు కోరుట్ల జూనియర్ కోర్టుకి సంబందించి 57 కేసుల్ని రాజీ ద్వారా పరిష్కరించినట్టు వారు తెలిపారు. ఆదివారం నాటి లోక్ అదాలత్ లో పులి దివాకర్ మరియు పులి త్రివేణి ( హెచ్. యం. ఓ. పి. నెంబర్ 73/2025) మరియు నాగుల గణేష్ మరియు నాగుల కీర్తన ( సిసి నెంబర్ 156/2024 ) జంటలని న్యాయమూర్తులు స్వయంగా కౌన్సిలింగ్ చేసి, మండల లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి కలిపారు. ఒకే రోజు రెండు జంటలు వారి వేసిన కేసుల్ని ఉపసంహారించుకుని లోక్ అదాలత్ లో ఒకటిగా కావడం పట్ల బార్ అసోసియేషన్ సభ్యులు హర్షం ప్రకటించారు.

# సర్పంచుల ప్రమాణ స్వీకారానికి ముస్తాబైన పంచాయితీలు

### గోవిందరావుపేట ప్రభాతవార



మండల వ్యాప్తంగా 18 గ్రామపంచాయతీలలో సోమవారం నాడు, సర్పంచుల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాలకు పంచాయతీలను కార్యదర్శులు ముస్తాబు చేశారు. చల్వాయి గోవిందరావుపేట పసర గ్రామాలు మేజర్ పంచాయతీలు కాగా మిగతా 15 మైనర్ గ్రామపంచాయతీలుగా ఉన్నాయి. ఉదయం ఆఫీసు టైమింగ్ లో సర్పంచుల ప్రమాణ స్వీకారాలు జరగ నున్నాయి. ఏ గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో, పంచాయతీ కార్యాలయాలలో ఆయా పంచాయితీల గత స్పెషల్ అధికారులు సర్పంచుల చేత మరియు పాలకమండలి సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. అనంతరం లాంచనప్రాయంగా పదవీ బాధ్యతలను స్వీకరించిన సర్పంచులను వారి వారి స్థానాలలో ఆసీనులుగా చేస్తారు. నేటి నుండి సర్పంచుల మొదటి పని దినం ప్రారంభం అవుతుంది. నూతనంగా ఎన్నికైన సర్పంచులు మొదటి రోజు ఆయా గ్రామ పంచాయతీల ప్రజలకు సర్పంచ్ మరియు పాలకమండలి సభ్యులు ఎలాంటి శుభపరి నామమైన వార్తను లేదా పనిని అందిస్తారని పంచాయతీ ప్రజలు ఆశిస్తున్నారు. మొదటి సంతకం ఏ ఫైలుపై చేస్తారని ఆత్రుతగా ఎదురు చూస్తున్నారు. ఎన్నికల ముందు ఎన్నో వాగ్దానాలు చేసిన సర్పంచులు మొదటి రోజు ప్రజానీకానికి ఏమిస్తారని చూస్తున్నారు. ప్రత్యేక అధికారుల పాలనలో ఉన్న పంచాయతీలు నేటి నుండి సర్పంచ్ మరియు గ్రామపంచాయతీ పాలకమండలి ఆధ్వర్యంలోకి రానున్నాయి. పంచాయతీల అభివృద్ధికి ఇది శుభ సూచకంగా ప్రజలు భావిస్తున్నారు.

# మెట్‌పల్లి వార్త



## స్నేహలయ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి కి సన్మానం

### మెట్ పల్లి కల్చరల్,ప్రభాత వార్త:



స్నేహలయా ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం మెట్పల్లి పట్టణ అయ్యప్ప దేవాలయం నుండి శబరిమల వరకు మహా పాదయాత్ర చేపట్టి తిరిగి మెట్పల్లి పట్టణానికి విచ్చేసిన గంగం రాకేష్ స్వామిని సన్మానించిన స్నేహాలయ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యం లో అయ్యప్ప స్వామికి అధ్యక్షులు కోట కిరణ్ కుమార్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పుల్లూరి నవీన్ లు ఘనంగా సన్మానించారు. అనంతరం అయన మాట్లాడుతూ పాద యాత్ర సజావుగా చేసుకొని తిరిగి వచ్చినందుకు సన్మానం చేశామని అన్నారు. ఈ కార్యక్రమం లో చైతన్య నగర్ వడకట్ట సంగం అధ్యక్షులు బండారి గోపి వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం ఆర్గనైజర్ మానుక రాజేంద్రప్రసాద్ లయన్స్ క్లబ్ మాజీ కోశాధికారి బండారి రాజ్ కుమార్ చైతన్ నగర్ మాజీ అధ్యక్షులు బండారి ప్రసాద్ గుండా లవ కుమార్ పాల్గొన్నారు.

## పంచాయతీరాజ్ డైరెక్టర్‌కు కాంగ్రెస్ నాయకుల ఘన సన్మానం

### మంగపేట డిసెంబర్ 21, ప్రభాతవార్త.

ఇటీవల నూతనంగా ఎన్నికైన పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ ఇమ్మడి సోమయ్యను ఆదివారం మండలంలోని కమలాపురం కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షతన ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామ కమిటీ అధ్యక్షుడు బేవర సత్యనారాయణ శాలువాలతో సన్మానించి కేకును కట్ చేసి అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామం లోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహిళా నాయకులు యువత నాయకులు శాలువాలుగాపై ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ సోమయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కష్టపడిన ప్రతి వ్యక్తిని గుర్తించి తగిన ప్రాధాన్యతను కల్పిస్తుందని అన్నారు. పార్టీని గెలిపించడంలో మంగపేట మండలం పూర్తి బాధ్యత వ్యవహరించిందని అందుకు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ అనసూయ సీతక్క జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ మండలానికి ప్రత్యేక అభినందనలు తెలిపారని ప్రతి ఒక్కరిని తమ ఆత్మ బంధువులుగా భావిస్తున్నారని గుర్తు చేశారు. పార్టీని గెలిపించడం కోసం ప్రతి ఒక్కరూ స్వతహాగా బాధ్యతలు తీసుకున్నారని వారందరినీ ఎన్నటికీ మర్చిపోయే పరిస్థితి రాదని హామీ ఇచ్చారు. నాపై అభిమానంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, ఈ పదవ వచ్చేందుకు ప్రత్యేకత పైడాకుల అశోక్ అన్నకి రుణపడి ఉంటాను ఆయన అన్నారు. శ్రేయస్సు నా అభిమతంగా పనిచేస్తానని మీ అందరికీ ఈ సందర్భంగా హామీ ఇస్తున్నానని గుమ్మడి సోమయ్య తెలిపారు. అనంతరం సన్మాన కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్క కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మహిళ జయరాం రెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శానం నిర్మల ప్రధాన కార్యదర్శి చింత చంద్రావతి, జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షుడు పెద్ద నరసింహారావు, జిల్లా కార్యదర్శి తూడి భగవాన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చింతా పున్నారావు, తాడువాయి పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ పాక సాంబయ్య సీనియర్ నాయకులు మిమ్మల్ని రాంబాబు, ఐరెడ్డి సాంబ రెడ్డినాయకులు బట్టర్ సెట్టి గౌతం కుమార్, మాజీ ఎంపీటీసీ చింత సురేష్ తోట అశోక్ అజ్మీర రాజు గుగులోతు నవీన్ తలారి గోపి, మైముద్దీన్ దాసరి బుజ్జి,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షురాలు మిరియాల శైలజ వడ్లకొండ భాను పోలసాని సరళ, ఎస్ కే అనిత కవిత తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకం పేరు నుండి గాంధీ పేరును తొలగించడం దుర్మార్గపు చర్య

**వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:







ఉపాధి హామీ పథకం పేరు నుండి గాంధీ పేరును తొలగించడం దుర్మార్గపు చర్య అని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఏఐసీసీ,పీసీసీ పిలుపు మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ అధ్యక్షతన ఆదివారం నిర్వహించిన ధర్నా లో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ మోదీ అమిత్ షా జాతీయ ఉపాధి హామీ పథకం పేరు నుండి మహాత్మాగాంధీ పేరు తొలగించినంత మాత్రాన ప్రజల గుండెల నుండి తొలగించలేరు అని అన్నారు. గాంధీ పేరును తొలగించడం పట్ల మేధావులు ప్రజాస్వామిక వాదులు తీవ్రంగా ఖండిస్తున్నారు అన్నారు.నెహ్రూ, ఇందిరా, రాజీవ్ గాంధీ లో పేర్లే కాకుండా మహాత్మాగాంధీ పేరును కూడా తొలగించే కుట్ర కేంద్రం చేస్తుంది అన్నారు. పేద ప్రజలకు ఉపయోగ పడే పథకాలను నీరుగారిచే ప్రయత్నం బీజేపీ చేస్తోంది అన్నారు. రాబోయే ఎన్నికల్లో బిజెపి మూల్యం చెల్లించాల్సి ఉంటుంది అన్నారు.స్వాతంత్ర్య పోరాటం లో బిజెపి లేదన్నారు. గాంధీ నాయకత్వంలో భారతదేశానికి స్వాతంత్రం తీసుకురావడం జరిగింది అన్నారు. మంద బలం , అధికార బలం ఉందని గాంధీ పేరును తీసివేస్తు న్నారు అన్నారు. మోదీ అమిత్ షా మీకు దమ్ముంటే గ్రామాల్లో ఉన్న గాంధీ విగ్రహాలను టచ్ చేయగలరా అన్నారు.దేశంలోని నోట్ పై ఉన్న గాంధీ బొమ్మను తొలగించే సాహసం చేయగలరా అన్నారు. అసలు స్వాతంత్రం ఉద్యమంతో ఏ మాత్రం సంబంధం లేని బీజేపీ పార్టీ స్వతంత్ర సమర యోధుల త్యాగాలను విస్మరిస్తోంది అన్నారు. బీజేపీ పది సంవత్సరాల పరిపాలనలో పేద ప్రజలకు ఉపయోగపడే ఒక్క పథకం తీసుకురాలేదన్నారు. బీజేపీ వెంటనే ఉపాధి హామీ పథకానికి గాంధీ పేరు పెట్టాలని డిమాండ్ చేశారు.వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభంజనం ఉంటుంది, రాహుల్ గాంధీ ప్రధానమంత్రి బాధ్యతలు స్వీకరిస్తారన్నారు. రానున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో తిరిగి గాంధీ పేరు పెడతామన్నారు. రెండు సంవత్సరాలుగా ఫామ్ హౌస్ నుండి బయటకు రాని కేసీఆర్ నేడు కేవలం మునిగిపోతున్న బిఆర్ఎస్ పార్టీ కోసమే బయటకు వస్తున్నారన్నారు. ప్రజల కోసం ఏ మాత్రం కాదు అన్నారు. మూడు రోజుల క్రితం బిఆర్ఎస్ ఎంపీలు మోదీని కలిస్తే కేసీఆర్ ఆరోగ్యం ఎలా ఉంది వారి ఆరోగ్యం కాపాడుకొమ్మని మోదీ కేసీఆర్ కు ఒక చీటీ పంపారన్నారు. మొన్నటి రోజున మోదీ కేసీఆర్ ఆరోగ్య పై ఆరా తీయడం దేనికి సంకేతం అన్నారు. బీజేపీ, బిఆర్ఎస్ చీకటి దోస్తానా నేడు బయట పడిందన్నారు.ఆనాడు నల్ల చట్టాలకు బిఆర్ఎస్ బీజేపీ మద్దతు ఇచ్చిందన్నారు.ఉపాధి హామీ పథకం నుండి గాంధీ పేరును తొలగిస్తే బిఆర్ఎస్ నాయకులు నోరు ఎందుకు మెదపడం లేదన్నారు.కెసిఆర్ పార్టీ కార్యాలయంకి రావడం కాదు అసెంబ్లీ కి రావాలన్నారు. కృష్ణా గోదావరి జలాలను రాయలసీమకు కెసిఆర్ అప్పనంగా అప్పజెప్పారన్నారు . మాజీ మంత్రి రోజా ఇంటికి వెళ్లి కెసిఆర్ రాయలసీమను రత్నాల సీమగా మారుస్తానని ఆనాడు చెప్పారని గుర్తు చేశారు .కృష్ణ గోదావరి జలాలను రాయలసీమకు మళ్లిస్తానని కెసిఆర్ చెప్పినదానికి తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కంటోన్మెంట్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ ఓడిపోయిందన్నారు. పంచాయతీ ఎన్నికల్లో 25 శాతంకు పడిపోయిన పార్టీ ని కాపాడుకోడానికి కెసిఆర్ బయటకు రావడం జరుగుతుందన్నారు.రాబోవు రోజుల్లో బీజేపీ బిఆర్ఎస్ పార్టీలకు ప్రజలకు తగిన గుణపాఠం చెప్తారన్నారు . ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ నాగుల సత్యనారాయణ, పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, మాజీ డిసిసి అధ్యక్షుడు మృత్యుంజయం , సూర దేవరాజు, ఆకునూరి బాలరాజ్, గాజుల సాగర్, గోలి వెంకటరమణ , ఆర్టిఐ మెంబర్ సంగీతం శ్రీనాథ్, గడ్డం నరసయ్య, వైద్య శివప్రసాద్, టోనీ నరసయ్య, రమేష్, , కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# రేపటి ప్రజావాణి రద్దు

**-ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త :



జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో రేపు(సోమవారం) ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఒక ప్రకటనలో తెలిపారు. రెండో సాధారణ పంచాయతీ ఎన్నికలు 2025 లో గెలుపొందిన సర్పంచ్, వార్డు సభ్యులు ఈ నెల 22వ తేదీన (సోమవారం) ప్రమాణ స్వీకారం చ అధికార యంత్రాంగం ఆయా పనులలో నిమగ్నమై ఉంటారని పేర్కొన్నారు. కారణంగా ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడం జరిగిందని తెలిపారు

## నూతన పాలకవర్గానికి ఎన్‌హెచ్‌ఆర్‌సి శుభాకాంక్షలు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:

ఇల్లంతకుంట మండలంలో జరిగిన ఎన్నికలలో గెలుపొందిన అన్ని గ్రామాల సర్పంచులు మరియు వార్డు సభ్యులకు జాతీయ మానవ హక్కుల మండల కమిటీ ఆదివారం ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపింది.నేడు జరిగే ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలోభాధ్యత లు స్వీకరించి అన్ని గ్రామాల ప్రజలకు మంచి సుపరిపాలన అందించాలని కమిటీ సభ్యులు కోరారు.ఈ కార్యక్రమంలోకమిటీ మండల అధ్యక్షులు కాసుపాక శ్రీనివాస్,జిల్లా ఉపాధ్యక్షులు దొడ్డ దేవేందర్ గౌడ్,మండల ప్రధాన కార్యదర్శి పినికాశి మనోహర్,సోషల్ మీడియా మండల ఇంచార్జ్ బ్రహ్మచారి,జాయింట్ సెక్రెటరీ శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్‌లో 17,724 కేసులు పరిష్కారం

**-జిల్లా ప్రధాన న్యాయమూర్తి నీరజ**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



జాతీయ లోక్ అదాలత్ లో 17724 కేసులు పరిష్కరించడం జరిగిందనీ జిల్లా ప్రధాన న్యాయమూర్తి నీరజ అన్నారు . కేసుల పరిష్కారం లో రూ.1,79,82,998/ లను నష్ట పరిహారంగా ఇప్పించడం జరిగిందని అన్నారు. మోటార్ వాహన ప్రమాద కేసులు 03 , సివిల్ తగాదాలు : 16 , క్రిమినల్ కేసులు 398 , ఎక్సైజ్ కేసులు 33 , చెక్ బౌన్స్ కేసులు 11 , కుటుంబ తగాదాలు 01,గృహహింస 06 , భూ సేకరణ కేసులు 02, బ్యాంకు కేసులు 09, డ్రంక్ అండ్ డ్రైవ్ 1725, ట్రాఫిక్ చలాన్ కేసులు 15,508ఈ పెట్టీ కేసులు 12 కేసులను పరిష్కరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోక్సో కోర్టు న్యాయమూర్తి రాధిక జైస్వాల్, అదనపు ఎస్పీ చంద్రయ్య , సీనియర్ సివిల్ జడ్జి, సిరిసిల్ల కమ్ కార్యదర్శి లక్ష్మణాచారి , సిరిసిల్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస రావు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీనివాస్ , లోక్ అదాలత్ సభ్యులు చింతోజు భాస్కర్, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ ,ఇతర న్యాయవాదులు, పోలీసులు, బ్యాంకు అధికారులు మరియు కక్షిదారులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల వార్త

## నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులకు సన్మానం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:



నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులను బీజేపీ నాయకులు సన్మానించారు.మండలములోని అనంతగిరి గ్రామ ఉపసర్పంచ్ గా ఎన్నికైన తిప్పరవేణి బాలకిషన్ మరియు వార్డు సభ్యులు సిరిసిల్ల అపూర్వ,సిరికొండ గ్రామ వార్డు సభ్యులు మామిళ్ల రాజును బిజెపి మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్ ఆదివారం సన్మానించారు.ఈ కార్యక్రమంలోమండల నాయకులు పండగ లక్ష్మణ్,రెడ్డి ముత్తారెడ్డి, పినికాశి అనిల్,తడిసిన శ్రీధర్ పాల్గొన్నారు.

## నూతనంగా ఎన్నికైన ఉపసర్పంచ్, వార్డు మెంబర్లకు సన్మానం

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త



తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని నరసింహ స్వామి ఆలయ ప్రాంగణంలో నూతనంగా ఉప సర్పంచ్ గా ఎన్నికైన ఆసాని శ్రీకాంత్ రెడ్డి,వార్డ్ మెంబర్లు తాటికొండ చందు,రెడ్డి కీర్తన పరశురాములు,జిందం సంతోష్ లను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఘనంగా సన్మానించిన ఆలయ కమిటీ సభ్యులకు ఉపసర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి,వార్డ్ మెంబర్లు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో లక్ష్మీనరసింహస్వామి ఆలయ కమిటీ అధ్యక్షుడు మచ్చ శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి కోడి అంతయ్య,మాజీ సర్పంచ్ అంకారపు రవీందర్, మాజీ ఫ్యాక్స్ వైస్ చైర్మన్ ఎగు మామిడి వెంకట రమణారెడ్డి,నాయకులు రాపల్లి ఆనందం,జగత్, నవీన్ రెడ్డి లక్ష్మారెడ్డి కోడం రమేష్,మహేందర్, సుద్దాల కరుణాకర్,బత్తిని మల్లేశం, తదితరులు పాల్గొన్నారు..

## కాంగ్రెస్‌లో చేరికలు

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త

తంగళ్ళపల్లి మండలం నరసింహులపల్లి గ్రామ సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డు సభ్యులు సిరిసిల్ల నియోజక వర్గ ఇంచార్జి కెకె మహేందర్ రెడ్డి సమక్షంలో హైదారాబాద్ లోని కెకె కార్యాలయం లో కాంగ్రెస్ పార్టీ లో చేరారు.ఈ మేరకు రేవంత్ రెడ్డి ప్రజా పాలన పై నమ్మకం తో గ్రామాలు అభివృద్ధి జరుగుతాయని కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగింది అని వారు తెలిపారు.పార్టీలో చేరిన వారు చెక్కపల్లి లింగారెడ్డి,వేల్పుల శరత్,కళ్లేపల్లి రమేష్,శరత్ ఉన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ టోనీ,జిల్లా కాంగ్రెస్ సెక్రెటరీ సత్తు శ్రీనివాస్ రెడ్డి,నాయకులు శ్రీకాంత్ గౌడ్, మల్లేశం యాదవ్, పొన్నాల పరుశురాం,శ్రీరామ్ గౌడ్,గ్రామ శాఖ అధ్యక్షులు నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ కట్టుబడి ఉంది

**-గత బిఆర్ఎస్ పాలనలో రాష్ట్రం అప్పులపాలు**

**-నేడు బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి కృషి**

**-మాజీ మంత్రి జీవన్ రెడ్డి**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త;

కాంగ్రెస్ పార్టీ పొడుగు బలహీన వర్గాల సంక్షేమ ద్యేయంగా పనిచేస్తుందని మాజీ మంత్రి జీవన్ రెడ్డి పేర్కొన్నారుజగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో సారంగపూర్ మండలం లోని మ్యాడారం తండా దుబ్బ గూడెం తలుపుల గూడెం ఉప సర్పంచ్ వార్డు మేంబర్స్ మాజీ మంత్రి జీవన్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేశారుమాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ...గత పది సంవత్సరాలు టిఆర్ఎస్ ప్రభుత్వం అప్పటి నాయకులు చేసింది ఏమి లేదు అని అన్నారు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తదుపరి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయి అన్నారు10 సంవత్సరాలలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే రేషన్ కార్డు ప్రక్రియ మొదలైంది అన్నారుగృహాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సౌకర్యంతలుపుల గూడెం దుబ్బగూడెం లో 100 కు 100!! అందరికి గృహాలకు ఉచిత విద్యుత్ సౌకర్యం పొందుతున్న గ్రామాలు అని అన్నారుమహిళలకు ఉచిత బస్ రవాణా సౌకర్యం కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించింది అన్నారుగత ఎమ్మెల్యే ఎలక్షన్ లో సందర్భంలో గ్రామ ప్రజలు బస్ రేచపల్లి గ్రామానికి రావడం



లేదని తెలపడంతో ఎమ్మెల్యే ఎలక్షన్ లో ఓటమి చెందిన రేచపల్లి గ్రామానికి నా మొదటి ప్రయాణం బస్ లోనే బస్ తీసుకొని బసులోనే రేచపల్లి వచ్చిరేచపల్లి గ్రామంలో బావినీటి సౌకర్యంతో పాటు వరద కెనాల్ శుద్ధి చేపించాను బావికి మోటార్ పెట్టి నీటి సమస్యను పరిష్కరించుకున్నాం తలుపుల గూడెం దుబ్బగూడెం లో రోడ్లు , నీటి సమస్యను స్వయంగా నేను వచ్చి పరిష్కరిత్స అన్నారుకొంత మంది కొత్తగా నా దగ్గరకు రాకపోతే బిల్లులు రావు భయభ్రాంతులకు గురి చేస్తున్నారు ఎవరి బెదిరింపులకు బయపడద్దు కాంగ్రెస్ కండువా మంది మాది సంవత్సరాలు జెండా పట్టుకొని పోరాటం చేశాం కాంగ్రెస్ పార్టీ పైన హక్కు ఉంటది అంటే మనకే ఉంటుంది వానికి కాంగ్రెస్ అని చెప్పుకునే ధైర్యం లేనివాడు అక్కడ నేను కాంగ్రెస్ కాదు కాంగ్రెస్ అని చెప్పుకుంటే ఉన్న నౌకరి పోతది నిధులు ఎవరి సొత్తు కాదు ఢిల్లీ నుండి గ్రామ పంచాయతీలకు చేరేలాగా నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచన చేసి పథకాన్ని అమలు చేశారు అని అన్నారు...

## నేడే కొలువుదీరనున్న కొత్త పాలకవర్గాలు

**సర్పంచుల ఫోరం అధ్యక్ష ఎన్నికల్లో గందరగోళం**

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

తెలంగాణ ప్రభుత్వం మూడు విడతలుగా జరిగిన గ్రామ పంచాయతీలు ఎన్నికలు పూర్తయ్యాయి నూతనంగా ఎన్నికైన నూతన పాలకవర్గాలు సోమవారం కొలువుదీరనున్నాయి.ఈ మేరకు జగిత్యాల రూరల్ గ్రామపంచాయతీలలో ఇటీవల ఎన్నికైన నూతన సర్పంచులు,వార్డ్ మెంబర్లు సోమవారం ప్రమాణ స్వీకారం చేయనున్నారు.ఇందుకోసం నేడు జరిగే ఈ వేడుకలకు పంచాయతీలను అధికారులు గ్రామపంచాయతీలను ముస్తాబు చేస్తుండగా అర్బన్,రూరల్ సర్పంచ్ల ఫోరం అధ్యక్షుని ఎన్నికల్లో గందరగోళం నెలకొన్నది రాజకీయంగా జగిత్యాల జిల్లాలో ఎమ్మెల్యే వర్గము,మాజీమంత్రి వర్గం ఇరువురు తామే అత్యధిక స్థానాలు గెలుచుకున్నామని ప్రకటించడంతో




ఫోరం అధ్యక్ష ఎన్నికల్లో రాజకీయ గందరగోళం ఏర్పడింది పోరం అధ్యక్షుని ఎన్నికల్లో అభ్యర్థుల్లో సైతం అయోమయ పరిస్థితి నెలకొంది ప్రస్తుత సమాచారం ప్రకారం,కొత్తగా ఎన్నికైన సర్పంచుల ప్రమాణ స్వీకారం తర్వాత ఫోరమ్ అధ్యక్ష ఎన్నికలపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## పాడ్యమి పర్వదినం పురస్కరించుకొని ప్రత్యేక పల్లకి సేవ

**-స్వామి వారికి ముడుపు సమర్పణ**

**-ఉచిత అమృత నిర్గుండి కశాయం వితరణ**

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త



ఆదివారం భానువాసరే పుష్యమాసం శుక్లపక్షం పాడ్యమి పర్వదినం సందర్భంగా శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో ప్రత్యేక పల్లకి సేసూర్య భగవానుని విశిష్టఆదివారం సూర్య భగవానుని ప్రత్యేక దినంఆదివారం హిందూ సాంప్రదాయంలో సూర్య భగవానుని (సూర్యుని)కి అంకితమైన పవిత్రమైన రోజు ఆదివారం సూర్యదేవుని ఆరాధించడం వల్ల ఆరోగ్యము, ఆయుష్మానుభవం, విజయం, ధనం, మరియు ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది.తదిపర్వదినం పురస్కరించుకొని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో శ్రీ సూర్య భగ వానుకి, ప్రత్యేక పూజల అనంతరం ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించడం జరిగినది. తదనంతరం అమ్మత నిర్గుండి కశాయం ఉచిత వితరణ చేయడం జరిగినది తదనంతరం సూర్య భగవాన్ కు భక్తులు ముడుపులు కట్టారు. యిట్టి కార్యక్రమములో ఫౌండర్ !!ఛైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న, వోడ్నాల శ్రీనివాస్, భారతాల రాజ సాగర్, వడ్లగట్ట గోపి స్వాతి,పెద్ది శ్రీనివాస్,వేముల రాజేష్, బీరెల్లి సత్యనారాయణ, సుధాకర్, సత్యనారాయణ,ఎలిమిళ్ల సత్యనారాయణ,గుండ శ్రీనివాస్,రఘు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల వార్త



## వృద్ధునికి సిపిఆర్ చేసి బ్రతికించిన ట్రాఫిక్ పోలీసులు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణంలోని కొత్త స్టాండ్ చౌరస్తాలో సాయంత్రం 05:00 గంటలకు ఆగి ఉన్న ఆ టోకు టూ వీలర్ పైన వచ్చిన వృద్ధుడు డి కొట్టడంతో ఆ వృద్ధుడు కోమలోకి వెళ్ళాడు. ఇది గమనించి అక్కడే విధులు నిర్వర్తిస్తున్న ట్రాఫిక్ ఎ.ఎస్.ఐ. రవీందర్రావు, హెచ్ 799 చంద్రశేఖర్ సీ. పి. అర్.చేసి అతనిని కాపాడడం జరిగింది. కాపాడిన వెంటనే అంబులెన్స్ ని పిలిపించి గవర్నమెంట్ ఆసుపత్రికి తరలించడం జరిగింది.

## నూతనంగా ఎన్నికైన సర్పంచికి ఘన సన్మానం

రాయికల్ ప్రభాతవార్త:



రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామానికి చెందిన ఎంబారి గౌతమి వెంకటేష్ గార్లు మొన్న జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో గ్రామ సర్పంచిగా గెలుపొందారు. అలాగే రాయికల్ మండల సర్పంచుల ఫోరం సంయుక్త కార్యదర్శిగా ఎన్నికైన ఎంబారి గౌతమి గారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ ,అల్లీపూర్ జెడ్పిహెచ్ఎస్ 2000 బ్యాచ్ మిత్రులు వారికి జ్ఞాపిక, శాలువాతో ఘనమైన సత్కారాన్ని అందించారు. గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని వారు కోరారు. అలాగే గౌతమి గారు మాట్లాడుతూ అల్లీపూర్ గ్రామ సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే తక్షణమే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంబారి వెంకటేష్ గారి చిన్ననాటి మిత్రులు పాల్గొన్నారు.

## నేడు ప్రజావాణి కార్యక్రమం వాయిదా

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:




నేడు జరుగనున్న ప్రజావాణి కార్యక్రమం వాయిదా, సోమవారం డిసెంబర్ 22 న నూతనంగా ఎన్నికైన సర్పంచ్ మరియు వార్డు మెంబర్ల ప్రమాణ స్వీకరణ కార్యక్రమం ఉన్న నేపథ్యంలో రేపు జరుగనున్న (సోమవారం) ప్రజావాణి కార్యక్రమం వాయిదా వేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

## ఉపాధిహామీ పని పేరు మార్చడం సరికాదు

మాజీ మంత్రి జీవన్ రెడ్డి

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పని పేరు మార్చడం సరికాదని వెంటనే ఆ నిర్ణయాన్ని మార్చుకోవాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డి పేర్కొన్నారుమహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరు మార్చడంపై నిరసన వ్యక్తం చేస్తూ జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ జెండాలు పట్టుకొని, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, తహసిల్ చౌరస్తా వరకు ర్యాలీగా వెళ్లి, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా..మాజీ మంత్రివర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి మాట్లాడారు.ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా గ్రామీణ నిరుపేదలకు ఉపాధి కల్పించేందుకు యూ పీ ఏ ప్రభుత్వం ఉపాధి హామీ పథకం ప్రవేశపెట్టింది.మహాత్మ గాంధీ పేరుతో ఉపాధి హామీ పథకం అమలు చేస్తే, పేద ప్రజల గుండెల్లో ఉక్నాంగ్రెస్ పార్టీకి పేరు వస్తుందని, ఉపాధి హామీ పథకం నీరుగార్చాలని కేంద్ర ప్రభుత్వం చూస్తోంది.గ్రామీణ ప్రాంతంలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలు గ్రామ పంచాయతీ భవన నిర్మాణాలు, డంపింగ్ యార్డులునిధులు ఉపాధి హామీ పథకం ఆదారం అయ్యాయి.గ్రామీణ నిరుపేదలకు వరంగా మారిన ఉపాధి హామీ పథకం పేరు మార్చడం సరి కాదు.కేంద్ర ప్రభుత్వం 60 శాతం రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధుల కేటాయింపు నిబంధనలతో ఉపాధి హామీ పథకం లక్ష్యం నీరుగారుతుంది.కేంద్ర ప్రభుత్వంమహాత్మ గాంధీ పేరు మార్చి శ్రీరాముడు ప్రజలందరికీ ఆరాధ్య దైవం.. ఆదర్శమూర్తి. శ్రీరాముడి పేరును రాజకీ యాలకు మూడి వేయడం సరి కాదన్నారు. డిసీసి అధ్యక్షుడు గాజంగి నందయ్య మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవే శపెట్టిన పథకాల పేర్లను మార్చడంతో పాటు గాంధీ పేరు ను తుడిచి పెట్టేందుకు మోదీ కుట్ర పన్నారు.తక్షణమే ఉపాధి హామీ పేరు పథకాన్ని మార్పు బిల్లు ఉపసంహరించుకోవాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బండ శంకర్ గాజుల రాజేందర్ కొత్తమోహన్ దుర్గయ్య మన్సూర్, చందా రాధా కిషన్ రావు, సోమిరెడ్డి రఘువీర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు



# పేదలకు ఆరోగ్యాన్ని అందించడమే.. ఇండియన్, అమెరికన్ అసోసియేషన్ లక్ష్యం..

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**

భారతదేశంలోని గ్రామీణ ప్రాంతాలలో ఇటీవల కరోనా వ్యాధికి ముందుగానీ, ఆ తదుపరి గానీ గ్రామాలలోని పేద కుటుంబాలలో అనేక రకమైన వ్యాధులు చుట్టుముడుతున్నాయని అందులో ముఖ్యంగా బిపి, షుగర్, థైరాయిడ్, క్యాన్సర్, మహిళలకు గర్భసంచి వ్యాదులతో పాటు రోమటైటిస్ వ్యాధులు గ్రామీణ ప్రజనలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయని వారు కార్పోరేట్ ఆసుపత్రులకు వెళ్లే ఆర్థిక పరిస్థితిలేదని వారి కోసమే గ్రామాలలో పేద ప్రజలకు ఉచిత వైద్యం అందించాలన్న సంకల్పంతో ఇండియన్, అమెరికా అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నామని డాక్టర్ నేరేళ్ల దామోదర్ అన్నారు. ఆదివారం కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలం చెల్పూర్ మేజర్ గ్రామపంచాయితీలో ప్రభుత్వ పాఠశాలలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని చెల్పూర్ గ్రామ సర్పంచ్ వంతుడుపుల కస్తూరి చేతుల మీదుగా ప్రారంబోత్సవం చేసారు. ఈ శిబిరానికి గ్రామస్తుల నుండి విశేష స్పందన లభించింది. హైద్రాబాద్, కరీంనగర్, కోరుట్ల ప్రాంతాల నుండి పలువురు ప్రముఖ వైద్యులు, వైద్య సిబ్బంది హాజరైయ్యారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వంతడుపుల కస్తూరి మాట్లాడుతూ తామంత గ్రామీణ ప్రాంతాలలో పుట్టి పెరిగిన వారిమేనని, గ్రామాలలో పేద ప్రజల ఆర్థిక స్థితిగతలు ఎలా ఉంటాయో.. అనుభవించిన వారమని, తాను గ్రామ సర్పంచ్‌గా ఎన్నిక అయిన తర్వాత ముఖ్యంగా గ్రామంలో విద్యా, వైద్యానికి ప్రాధాన్యతనిస్తామని గ్రామంలోని పేద ప్రజల ఆరోగ్యమే తన లక్ష్యమని కస్తూరి అన్నారు. అమెరికాలో వైద్య వృత్తిలో అపార అనుభవం ఉన్న డాక్టర్ నేరేళ్ల దామోదర్ మాట్లాడుతూ వైద్యం పేద ప్రజల గడపకు చేరాలని వారి ఆరోగ్యం పట్ల వారికి ముందుగా పరిపూర్ణ అవగాహన కల్పించాలని నిత్య జీవితంలో వారు తీనే ఆహార పదార్థాలపై వారికి తగు సూచనలు చేయాలని అంతకు మించి రోగం వచ్చిన తర్వాత చేపట్టే వైద్యానికంటే ముందుగానే రోగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించి ముందస్తుగా వారికి వైద్య పరంగా వారిని జాగృతం చేయడమే తమ సమస్త లక్ష్యమన్నారు. ప్రతినెల ఒక పంచాయితీ పరిధిలో ఉచిత వైద్య శిబిరాలు సంవత్సరానికి 12 శిబిరాలు అన్నది తమ సంకల్పం అన్నారు. చెల్పూర్ గ్రామంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి పంచాయితీ పాలకవర్గం నుండి గ్రామ ప్రజల నుండి వచ్చిన ఆధారణకు తమకు తృప్తిగా ఉందన్నారు. గ్రామంలో సుమారు 300మందికిపైగా పేదల ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నేరేళ్ల శ్రీనివాస్, మాజీ గ్రామ సర్పంచ్ పొలంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఐఎంఎ రాష్ట్ర కార్యదర్శి వైద్యులు డాక్టర్ రాం కిరణ్, డాక్టర్ రవికృష్ణ, డాక్టర్ మల్లిఖార్జున్, వార్డు సభ్యులు మోడం పద్మ, పంజాల జ్యోతి, పుల్ల రాధ, ఇటికల తిరుపతి, శనిగరం రాజు, అంబాల భారతమ్మలతో పాటు వందలాది మంది గ్రామస్తులు పాల్గొన్నారు.



# జమ్మికుంటలో... ఘనంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి జన్మదిన వేడుకలు..

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి 40 జన్మదిన వేడుకలు ఆదివారం జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు, సింగిల్‌విండో మాజీ చైర్మన్ పొనగంటి సంపత్, టంగుటూరి రాజ్‌కుమార్‌ల ఆధ్వర్యంలో స్థానిక గాంధీచౌక్ వద్ద అశేశంగా తరలివచ్చిన బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తల మధ్య భారీ కేకు కట్ చేసి కౌశిక్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేశ్వర్‌రావు, సంపత్‌లు మాట్లాడుతూ హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్‌రెడ్డి నిండ నూరేళ్లు జీవించాలని, హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని వారు అశాభావం వ్యక్తం చేసారు. కరీంనగర్ జిల్లా పరిధిలోని శాసనసభ్యులలో ప్రజాసమస్యలపై అసెంబ్లీలో గళమెత్తే దమ్ము, ధైర్యం ఉన్న ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఒక్కడేనని మంచి ప్రభుత్వంలో అంతకుమించిన ప్రతిపక్ష నాయకుని పాత్ర అవసరమన్నారు. కౌశిక్‌రెడ్డి గడిచిన రెండు సంవత్సరాల కాలంలో నియోజకవర్గం పరిధిలోని ఐదు మండలాలోని ప్రజలకు అందుబాటులో ఉంటూ అబివృద్ది పనులు నిర్వహిస్తూ ప్రజల మన్నలను పొందిన పాడి కౌశిక్‌రెడ్డి ఆయన పాలనకు, ఆయన పరిపాలన దక్షతకు నాలుగు రోజుల క్రితం జరిగిన స్థానిక గ్రామపంచాయితీ ఎన్నికలే నిలువెత్తు దర్పణమని ప్రజలు పాడి వెంటే ఉన్నారని రాజేశ్వర్‌రావు, సంపత్‌లు కొనియాడారు. అనంతరం ప్రజలకు మిఠాయిలు, పండ్లు పంపిణీ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మార్కెట్ చైర్మన్ పోల్నేని సత్యనారయణరావు, డీలర్ మొగిలి, కటంగూరి రాం స్వరాణ్‌రెడ్డి మహలక్ష్మి రవీందర్‌రావు, పాతకాల రమేష్, బోగం వెంకటేష్, యేబూషి ఆర్యన్ కౌశిక్, ధర్మారం అక్బర్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

**-- హుజురాబాద్ లో....**


హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా వారు భారీ కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి పెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. ఆయన నాయకత్వంలో హుజురాబాద్ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ మద్దతుదారులు అధిక సంఖ్యలో విజయం సాధించారని, రాబోయే మరిన్ని ఎన్నికలు కూడా గులాబీ జెండా ఎగురుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు




బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

-- అలాగే హైదరాబాద్ లోని తెలంగాణ భవన్ లో మాజీ సిఎం కేసీఆర్ ను హుజురాబాద్ బిఆర్ఎస్ శాసన సభ్యుడు పాడి కౌశిక్ రెడ్డి జన్మదినం సందర్భంగా కలిసి ఆశీర్వచనం తీసుకున్నాడు. అనంతరం బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటిఆర్), మాజీ మంత్రి హరీష్ రావు ల సమక్షంలో కౌశిక్ రెడ్డి ఆశీర్వచనం పొందాడు.





# హుజూరాబాద్ వార్త

## మండల స్థాయి గణిత టాలెంట్ పోటీ పరీక్షలు

### -- ప్రతిభ చాటిన చల్లూరు విద్యార్థులు

**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండలంలోని కోర్కల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రఖ్యాత గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని జిల్లా విద్యాధికారి ఆదేశానుసారం ఆదివారం మండల స్థాయి గణిత టాలెంట్



పోటీ పరీక్షలు నిర్వహించగా, అందులో చల్లూరు పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటినట్లు తెలంగాణ గణిత ఫోరం అధ్యక్ష, కార్యదర్శులు వెంకట నరసింహ రెడ్డి, రాజేంద్ర ప్రసాద్ లు తెలిపారు. ఈ పోటీల్లో ఆదర్శ పాఠశాల, కెజిబివి పాఠశాల, అన్ని ప్రభుత్వ పాఠశాలలు నుండి ముగ్గురు విద్యార్థుల చొప్పున హాజరయ్యారు. పోటీ ఫలితాల్లో జిల్లా పరిషత్ పాఠశాలల కేటగిరి నుండి చల్లూరు ఉన్నత పాఠశాల ఈ. విష్ణు, ఎస్. హరిప్రియ, సిహెచ్. అక్షితలు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. రెసిడెన్షియల్ పాఠశాలల కేటగిరి నుండి కెజిబివి నుండి నవ్యత, అక్షర ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలవగా ఆదర్శ పాఠశాల నుండి బి. నర్సింహ రెడ్డి అనే విద్యార్థి తృతీయ స్థానంలో నిలిచినట్లు వారు వివరించారు. కాగా విజేతలను ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కోర్కల్ ప్రధానోపాధ్యాయుడు పి. శ్రీకాంత్ తో పాటు గణిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి జన్మదిన వేడుకలు...

### -- అంబరాన్నంటిన నేతల సంబరాలు...

**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండల కేంద్రంలో గ్రామ సర్పంచ్ దాసారపు సరోజన - రాజేందర్ ఆధ్వర్యంలో మండల బిఆర్ఎస్ శ్రేణులు, గ్రామస్థుల మధ్య ఆదివారం స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ తో పాటు వివిధ గ్రామాల బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, స్థానిక నేతలు కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం నేతలు టపాసులు కాల్చి నృత్యాలు చేశారు. ఎమ్మెల్యే నిండు నూరేళ్ళు ఇలాంటి వేడుకలు జరుపుకోవాలని, రాబోయే రోజుల్లో మళ్ళీ ఎమ్మెల్యేగా, మంత్రిగా చూడాలని పలువురు ప్రజా ప్రతినిధులు, నేతలు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి రాయిశెట్టి లత శ్రీనివాస్, బిఆర్ఎస్ సర్పంచులు జడల రమేష్, మ్యాడగోని తిరుపతి, మహాకళ ఉమ - శ్యామ్ సుందర్ రెడ్డి, మండల కుమార్, మాజీ సర్పంచులు నీల కుమార్, జనార్దన్ రెడ్డి, ఉప సర్పంచ్ తాళ్ళపల్లి మహేష్, వివిధ గ్రామాల నేతలతో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.



# కరీంనగర్ వార్త

## ప్రజావాణి రద్దు

**కరీంనగర్ కలెక్టరేట్,ప్రభాతవార్త:**
కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో రేపు(సోమవారం) ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు కలెక్టర్ పమేలా సత్పతి ఒక ప్రకటనలో ఆదివారం తెలిపారు. రెండో సాధారణ పంచాయతీ ఎన్నికలు 2025 లో గెలుపొందిన సర్పంచ్, వార్డు సభ్యులు ఈ నెల 22వ తేదీన ప్రమాణ స్వీకారం చేయనున్నందున అధికార యంత్రాంగం ఆయా పనులలో నిమగ్నమై ఉంటారని పేర్కొన్నారు. ఈ కారణంగా ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడం జరిగిందని తెలిపారు.ఈ నెల 29వ తేదీ నుండి యధాతథంగా ప్రజావాణి నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ వెల్లడించారు.ప్రజలు, దరఖాస్తుదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కలెక్టర్ కోరారు.

## లోకదాలత్ తో కేసుల సత్వర పరిష్కారంజిల్లా జడ్జి శివకుమార్

**కరీంనగర్ లీగల్,ప్రభాతవార్త:**
జాతీయ,రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాలపై జాతీయ లోక్ అదాలత్ లను నిర్వహిస్తున్నట్లు వాటిని సద్వినియోగం చేసుకొని రాజీద్వారా కేసుల సత్వర పరిష్కారం పొందవచ్చని కరీంనగర్ జిల్లా జడ్జి శివకుమార్ తెలిపారు. ఆదివారం జాతీయ లోక్అదాలత్ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కోర్టు ఆవరణలో ఏర్పాటుచేసిన



లోకదాలత్ ప్రారంభ కార్యక్రమానికి జడ్జి హాజరై మాట్లాడారు. రాజీ ద్వారా ఇరు పార్టీల వారు తమ కేసులు పరిష్కరించుకుంటే ఇరువురు సంతోషంగా ఉంటారని తెలిపారు. లోక్ అదాలత్ లపై అవగాహన పెంచుకొని ఎక్కువ సంఖ్యలో కేసులు పరిష్కరించుకొని సమయం డబ్బు వృధా కాకుండా చూసుకోవాలని తెలిపారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లింగంపల్లి నాగరాజు మాట్లాడుతూ అందరి సహకారంతో లోక్ అదాలత్ లో ఎక్కువ సంఖ్యలో కేసులు పరిష్కరించబడుతున్నాయని తెలిపారు. సిసిఆర్బి ఎసిపి శ్రీనివాస్ మాట్లాడుతూ రాజి ద్వారా లోకదాలత్ లో కేసుల పరిష్కరించుకుంటే డబ్బు, సమయం ఆదా అవుతుందని తెలిపారు. ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఇంచార్జి కార్యదర్శి న్యాయమూర్తి కే రాణి మాట్లాడుతూ లోక్ అదాలత్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు,పోలీసు అధికారులు,కక్షి దారులు,బ్యాంకు,ఇన్సూరెన్స్ కంపెనీల ప్రతినిధులు, న్యాయవాదులు,పాల్గొన్నారు.

## ఆలయానికి భారీ విరాళం...

**తిమ్మాపూర్, ప్రభాత వార్త :**



కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని ఎనిమిదవ డివిజన్ అలుగునూర్ కు చెందిన ఇనుకొండ రాధ మల్లారెడ్డికుమారుడు కోడల్ టీనా రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి దంపతులు శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయ ఆవరణలో దేవాలయం శివ పంచాతన దేవాలయం నిర్మాణం కోసం నాలుగు లక్షల పదహారు రూపాయలు విరాళం అందజేశారు ఈ సందర్భంగా ఆ దంపతులను అభినందించారు.

## కరాటే పోటీలలో సిల్వర్ మెడల్స్ సాధించిన పాశం.రిచ్అభిజై

**కాజీపేట్ డిసెంబర్21(ప్రభాతవార్త)**



అంతర్ రాష్ట్ర ఓపెన్ స్కూల్స్ కరాటే టోర్నమెంట్ సీకోకై షిటో రియు కరాటే అసోసియేషన్ వారు గిరిజన భవన్ లో నిర్వహించిన కరాటే పోటీలలో మాస్టర్స్ మైండ్ స్కూల్ కి చెందిన ఐదో తరగతి చదువుతున్న పాశం.రిచ్అభిజై కటా విభాగంలో సిల్వర్ మెడల్ సాధించారు.ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపల్,తల్లిదండ్రులు అభినందించారు.

## విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలి.

**టీ ఎస్ పీ టీ ఏ జిల్లా ప్ర కార్యదర్శి తుడిచర్ల శ్రీనివాస్**

**తిమ్మాపూర్, ప్రభాతవార్త:**




విద్యారంగ సమస్యలను ఎ ౦ ట న వె తుండి చిటవ రిష్కరించాలని తెలంగాణ స్టేట్ ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్(టీ ఎస్ పీ టీ ఏ) జిల్లా ప్రధాన కార్యదర్శి, తిమ్మాపూర్ మండల బాధ్యులు తుడిచెర్ల శ్రీనివాస్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం హైదరాబాద్ లో నిర్వహించిన ఆ సంఘం రాష్ట్ర సమావేశంలో ఆయన మాట్లాడారు. పెండింగ్ లో ఉన్న డి ఏ, బకాయిలను వెంటనే విడుదల చేయాలని, పిఎస్ హెచ్ఎం పోస్టులను మంజూరు చేయాలని, యుపిఎస్ లకు జిహెచ్ఎం పోస్టులను మంజూరు చేయాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ షోకత్ అలీ,జనరల్ సెక్రెటరీ ఆర్ రోహిత్ నాయక్, జిల్లా అధ్యక్షులు ఎండి ఖలీలోదిన్, తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ లో చేరిన రామకృష్ణాపూర్ సర్పంచ్

**-- తాజా చేరికతో 44 కి పెరిగిన సర్పంచుల సంఖ్య...**

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**
ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటగా, తాజాగా వీణవంక మండల పరిధిలోని రామకృష్ణాపూర్ గ్రామ సర్పంచ్ దూడపాక



శ్రీవేణి రాజు చేరికతో మరింత బలపడింది. ఈ మేరకు ఆదివారం హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గడిచిన రెండు సంవత్సరాలుగా హుజురాబాద్ నియోజకవర్గ పరిధిలో ఏ ఎన్నిక వచ్చినా ప్రజలు కాంగ్రెస్ పార్టీని నిండు మనస్సుతో ఆశీర్వదిస్తున్నారని, ప్రజా సమస్యలపై చిత్తశుద్ధి ఉందని, గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై పరిష్కారం చూపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణపూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## విజయవంతంగా ముగిసిన" జాతీయ లోక్ అదాలత్

**"ప్రభాతవార్త సుబేదారి:**
జాతీయ వ్యాప్తంగా నిర్వహించతలపెట్టిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని, వరంగల్, హనుమకొండ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వరంగల్ చైర్మన్స్ వి.బి.నిర్మలా గీతాంబ, డా.కె.పట్టాభి రామారావు ఆదివారం రోజు న్యాయ సేవా సదనము భవనములో "జాతీయ లోక్ అదాలత్" ను ప్రారంభించారు.
ఈ జాతీయ లోక్ అదాలత్ లో వరంగల్, హన్మకొండ జిల్లాల న్యాయమూర్తులు బి.అపర్ణా దేవి, నారాయణ బాబు, క్షమాదేశ్ పాండే, వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శులు యం.సాయి కుమార్, జి.రామలింగం మరియు ఇతర న్యాయమూర్తులు, వరంగల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ జి.సంధ్యా రాణి, డి.సి.పి. ధార.కవిత, వరంగల్ న్యాయవాదుల సంఘం అధ్యక్షులు వలుస.సుధీర్, ఇతర న్యాయవాదులు, లోక్ అదాలత్ బెంచ్ మెంబర్లు, వివిధ బ్యాంకు, ఇన్సూరెన్స్ అధికారులు మరియు కక్షి దారులు పాల్గొన్నారు.
ఈ జాతీయ లోక్ అదాలత్ లో వరంగల్ జిల్లా వ్యాప్తంగా 10 బెంచీలను వరంగల్ జిల్లాలో08, నర్సంపేట 02 బెంచీలను ఏర్పాటు జరిగింది.
ఈ జాతీయ లోక్ అదాలత్ విజయవంతంగా ముగించడంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా పాల్గొన్న ప్రతి ఒక్కరికీ న్యాయసేవాధికార సంస్థ ద్వారా వరంగల్, హన్మకొండ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు ఇరువురు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు




## విజయవంతంగా ముగిసిన జిల్లా స్థాయి సీనియర్ కబడ్డీ క్రీడోత్సవాలు

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న అజీజ్ ఖాన్**

**ప్రభాతవార్త సుబేదారి;**
ఆదివారం రోజు ఉదయం హనుమకొండ జిల్లా స్థాయి సీనియర్ పురుషులు, మహిళ కబడ్డీ క్రీడోత్సవాలు చింతగట్టులోని జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో ఘనంగా నిర్వహించారు పురుషుల విభాగంలో ప్రథమ ద్వితీయ స్థానాల్లో భీమ్ దేవరపల్లి ,హనుమకొండ విజయం సాధించాయి మహిళా విభాగంలో ప్రథమ ద్వితీయ స్థానాల్లో హనుమకొండ , ధర్మసాగర్ జట్లు విజయం సాధించాయి ఈ క్రీడోత్సవాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను హనుమకొండ జిల్లా జట్టుకు ఎంపిక చేశారు ఈ క్రీడాకారులు 25 12 2025 న కరీంనగర్ లో జరిగే రాష్ట్రస్థాయి క్రీడోత్సవాల్లో పాల్గొననున్నారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఉమ్మడి వరంగల్ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు మహ్మద్ అజీజ్ ఖాన్ పాల్గొని క్రీడాకారులకు బహుమతి ప్రధానం చేశారు అజీజ్ ఖాన్ మాట్లాడుతూ కరీంనగర్ లో జరిగే రాష్ట్రస్థాయి క్రీడోత్సవాలలో చక్కని ప్రతిభ కనబరిచి హనుమకొండ జిల్లాకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని జాతీయ జట్టులో స్థానాన్ని సంపాదించి ఉన్నతమైన శిఖరాలకు చేరుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా కబడ్డీ అసోసియేషన్ సెక్రెటరీ ఆకుల సారంగపాణి ఉపాధ్యక్షులు కృష్ణారెడ్డి, సంపత్ రావు, బిన్నీ లక్ష్మణ్ , కందుల సృజన్ , మహమ్మద్ అక్రమ్, శ్రీనివాస్ శంకర్ తోపాటు సీనియర్ క్రీడాకారులు క్రీడాభిమానులు పాల్గొని ఈ క్రీడోత్సవాలను దిగ్విజయం చేశారు



# అక్రమ కూల్చివేతలతో ప్రజల జీవితాలు అస్తవ్యస్తం

**-అక్రమంగా కూల్చివేసిన కాంగ్రెస్ గుండాలపై చర్యలు తీసుకోవాలి**

**-కూల్చివేతల దౌర్జన్యానికి వ్యతిరేకంగా ప్రజలు చైతన్యవంతులు కావాలి**

**-బీజేపీ నియోజకవర్గ ఇంచార్జ్ కందుల సంధ్యారాణి డిమాండ్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



రామగుండం పట్టణంలో అభివృద్ధి పేరుతో జరుగుతున్న అక్రమ కూల్చి వేతలు ప్రజల జీవితాలను అస్తవ్యస్తం చేస్తున్నాయని, ఈ దౌర్జన్య పాలనకు తక్షణమే అడ్డుకట్ట వేయాలని రామ గుండం బీజేపీ నియోజ కవర్గ ఇంచార్జ్ కందుల సంధ్యారాణి డిమాండ్ చేశారు. అక్రమంగా కూల్చివేతలకు పాల్పడిన కాంగ్రెస్ గుండాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని, బాధితులను బెదిరింపులకు గురి చేసిన వారిపై కేసులు నమోదు చేయాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు. రామగుండంలో కూల్చివేతల సందర్భంగా బాధితులను భయపెట్టి, ఫోన్ ద్వారా బెదిరింపులకు పాల్పడిన ఘటనలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. అసలు ఎవరి ఆదేశాలతో బాధితులకు ఫోన్‌లో మాట్లాడిరారో, ఆ ఫోన్‌లో మాట్లాడిన అజ్ఞాత వ్యక్తి ఎవరో, కూల్చివేయమని చెప్పిన నాయకుడికి ఎవరు అధికారం ఇచ్చారో కాంగ్రెస్ నాయకులు దమ్ముంటే బహిరంగంగా వెల్లడిరచాలని ఆమె సవాల్ విసిరారు. అధికార దుర్వినియోగంతో ప్రజల ఆస్తులను నాశనం చేస్తూ, ప్రశ్నించే గొంతులను అణిచివేసే ప్రయత్నాలు సాగుతున్నాయని ఆమె ఆరోపించారు. రామగుండంలో చేతకాని పాలన కొనసాగుతోందని, కూల్చివేతల పేరుతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ రౌడీయిజానికి పాల్పడుతున్నారని సంధ్యారాణి మండిపడ్డారు. నిబంధనలు, చట్టాలు పక్కనపెట్టి రాజకీయ అహంకారంతో కూల్చివేతలు చేపట్టడం ప్రజాస్వామ్య విరుద్ధమని ఆమె వ్యాఖ్యానించారు. బాధితులకు ముందస్తు నోటీసులు, ప్రత్యా మ్నాయాలు లేకుండా కూల్చివేతలు చేయడం అమానుషమని అన్నారు. అక్రమంగా కూల్చివేతలకు గురైన సిరిశెట్టి మల్లేష్ కుటుంబానికి న్యాయం జరగాలని సంధ్యారాణి డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి బీజేపీ పార్టీ తరపున పూర్తిస్థాయి అండగా నిలుస్తామని, న్యాయం జరగకపోతే ఆందోళన కార్యక్రమాలకు కూడా సిద్ధమవుతామని ఆమె హెచ్చరించారు. ప్రజల హక్కుల కోసం బీజేపీ పార్టీ తరపున పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. రామగుండంలో జరుగుతున్న కూల్చివేతల పరిణామాలను ప్రజలు గమనించాలని, దౌర్జన్య పాలనకు వ్యతిరేకంగా చైతన్యవంతం కావాలని సంధ్యారాణి పిలుపునిచ్చారు. అక్రమ విధానాలను అడ్డుకుని చట్టబద్ధ పాలనను నిలబెట్టేందుకు ప్రజలు ఒక్కటై నిలవాలని ఆమె కోరారు. ప్రజల ఆస్తులు, జీవనాధారాలను కాపాడే వరకూ బీజేపీ పోరాటం ఆగదని స్పష్టం చేశారు.

## మెపా నియోజక వర్గ అధ్యక్షులుగా బియ్యాని తిరుపతి


రామగిరి, ప్రభాతవార్త:



ముదిరాజ్ ఎంప్లాయీస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (మెపా) మంథని నియోజక వర్గ అధ్యక్షులుగా రామగిరి మండలం పన్నూరు గ్రామానికి చెందిన బియ్యాని తిరుపతి ముదిరాజ్ నియమి తులయ్యారు. ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో అసోసియేషన్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ ఆయన నియామకాన్ని ప్రకటించారు. అనంతరం మాట్లాడుతూ ముదిరాజ్ జాతి ప్రయోజనాలు కాపాడటం కోసం మెపా నిత్యం కృషి చేస్తుందన్నారు. అనంతరం నూతన అధ్యక్షులు బియ్యని తిరుపతి ముదిరాజ్ మాట్లాడుతూ మెపా అభివృద్ధితోపాటు ముదిరాజ్ జాతి బిడ్డల ఉన్నతికి కృషి చేస్తానని అన్నారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి బొట్లపల్లి సంజీవన్ కుమార్, రాష్ట్ర కమిటీ బాధ్యులు, జిల్లా నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ

రామగిరి, ప్రభాతవార్త:



రామగిరి మండలం ఆదివారంపేట గ్రామ మాజీ జడ్పీటీసీ మైదం భారతి వరప్రసాద్ తల్లి లలితమ్మ ప్రథమ వర్ధంతి ఆదివారం జరిగింది. మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ ఈ కార్యక్రమంలో పాల్గొని లలితమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మంథని మార్కెట్ కమిటీ చైర్మన్ కుదర వెంకన్న, మంథని మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆయిల్ ప్రసాద్, నాగేపల్లి మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచ్‌కు సింగరేణి ఉద్యోగుల సన్మానం

**రామగిరి, ప్రభాతవార్త:** రామగిరి మండలంలోని రత్నాపూర్ నూతన సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావును, అదే విధంగా వార్డు స భ్యులు బత్తుల రాజ మణి రమేష్, జుట్టు యశోదలను సెంటి నరికాలనీ సీ2 క్వా ర్టర్‌లలో నివాస



ముండే సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు ఆదివారం ఘనంగా సన్మానించారు. సర్పంచ్, వార్డు సభ్యులకు అభినందనలు తెలి పారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తా

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



గ్రామపంచాయతీ ఎన్నికల్లో మంచిరామి ప్రజ లకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తానని సర్పంచ్ ఉప్పు లక్ష్మీ అన్నారు. ఆదివారం మంచిరామి గ్రా మంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో సర్పంచ్ లక్ష్మీ పాల్గొని ప్రమాణ స్వీకారానికి ముందే ప్రజలకు ఇచ్చిన హామీల్లో భాగంగా 50 వేల నిధులు వెచ్చించి వాగులో మంచినీటి పైపులైను వేసి ఇంటింటికి నీటి సరఫరాను ప్రారంభించారు. మంచరామి నుంచి కనుకుల వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెత్త, పిచ్చి మొక్కలను జెసిబి సహాయంతో తొలగించారు. సర్పంచ్ ఇంటింటికి వెళ్లి మంచినీటి సరఫరాను పరిశీలించారు. గ్రామపం చాయతీ కార్యాలయానికి రంగులు వేయించారు. సర్పంచిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో నెరవేరుస్తానని హామీ ఇచ్చారు. మంచిరామి సర్పంచ్ గా తనను ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించిన ప్రజలకు రుణపడి ఉంటానని చెప్పారు.

## సింగరేణి ఘన చరిత్రలో ఎప్పుడూ ఇలాంటి పరిస్థితి రాలేదు

**-బిజెపి నేత మొలుమూరి శ్రీనివాస్**

**రామగిరి, ప్రభాతవార్త:** ప్రతి సంవత్సరం డిసెంబర్ 23న నిర్వహించే సింగరేణి ఆవిర్భావ దినోత్సవాన్ని ఈ సారి నిర్వహించకపోవడం అత్యంత బాధాకరమైందని, సింగరేణి ఘన చరిత్రలో ఇలాంటి పరిస్థితి ఎప్పుడూ రాలేదని బిజెపి సీనియర్ నాయకుడు మొల్మూరి శ్రీనివాస్ అన్నారు. సింగరేణి దినోత్సవాన్ని కార్మిక కుటుంబాలు ఆనంద ఉత్సవాలతో సింగరేణిలో సేవా మహిళలు అనేక కార్యక్రమాలు నిర్వహించే వారని, కానీ ఇప్పుడు ఆ ఆనందం లేకుండా చేశారన్నారు. బొగ్గులో కార్మిక కుటుంబాలు కార్మికుల రక్తం, చెమటతో నిలబడిన సంస్థ ఆవిర్భావ దినోత్సవాన్ని విస్మ రించడం అంటే కార్మికుల త్యాగాన్ని, వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీసినట్లేనని, సింగరేణి సంస్థ నిధులను ఇష్టారాజ్యంగా ఖర్చు చేస్తూ, కార్మికులకు గౌరవ సూచకమైన ఆవిర్భావ దినోత్సవాన్ని మాత్రం చేయకపోవడం మరింత దురదృష్టకరమన్నారు. ఇది యాజమాన్య నిర్లక్ష్యానికి, ప్రభుత్వ ఉదాసీనతకు నిదర్శనమన్నారు. కార్మికుల కోసం కేటాయించాల్సిన నిధులు ఎక్కడ ఖర్చు చేస్తున్నారో స్పష్టత ఇవ్వాలని, వెంటనే సింగరేణి ఆవిర్భావ దినోత్సవాన్ని గౌరవప్రదంగా నిర్వహించి, కార్మికుల మనోభావాలను గౌరవించాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట బిజెపి నాయకులు మెరుగు శ్రీకాంత్, దొంతుల సురేష్ పాల్గొన్నారు.





## లోక్ అదాలత్‌లతో సమ న్యాయం

**-జడ్జి దుర్గం గణేశ్**

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



లోక్ అదాలత్‌లతో ఇరు వర్గాలకు సమ న్యాయం అందుతుందని జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేశ్ అన్నారు. మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక కోర్టు ఆవరణలో ఆదివారం లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి గణేశ్ మాట్లాడుతూ లోక్ అదాలత్‌లలో ఇరు పక్షాల అంగీకారంతో రాజీ మార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవచ్చని అన్నారు. ఈ సందర్భంగా పలు క్రిమినల్ కేసులు, కుటుంబ వివాదాలు, భూమి తగాదాలు, చెక్ బౌన్స్, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులకు సంబంధించి దాదాపు 300 కేసులు పరిష్కరించారని కోర్టు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పెద్దపల్లిలో మతోన్మాదుల దిష్టిబొమ్మ దహనం

పెద్దపల్లి, ప్రభాతవార్త:



బంగ్లాదేశ్‌లో హిందువులపై జరిగిన దాడికి నిరసనగా బిజెపి పట్టణ, మండల శాఖ ఆధ్వర్యంలో పెద్దపల్లి కమాన్ చౌరస్తా వద్ద మతోన్మాదుల దిష్టిబొమ్మను ఆదివారం దహనం చేశారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షుడు పెంజర్ల రాకేష్ మాట్లాడుతూ హిందువులపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండిరచారు. భారతదేశంలో ఉన్న భారతీయులు, హిందువులు అనుకుంటే బంగ్లాదేశ్ కనపడకుండా పోతుందని అన్నారు. భారతదేశంలో ఉన్న హిందువులందరూ ఏకమై మతోన్మాదులను తరిమికొట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇంకోసారి హిందువుల జోలికి వస్తే తరిమి కొడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తంగెడ రాజేశ్వర రావు, కావేటి రాజగోపాల్, రాజమహంత కృష్ణ, ఎర్రోళ్ల శ్రీకాంత్, ఉప్పు కిరణ్, పట్టణ, మండల ప్రధాన కార్యదర్శులు గుడ్ల సతీష్, మామిడి ఉమేష్, పడాల శ్రీధర్, ఉపాధ్యక్షులు బొద్దుపల్లి కుమార్, పిట్ట వినయ్, కోశాధికారి గదాసి సతీష్, కార్యదర్శులు పోగుల రాజు, భూతగడ్డ రాజ్ కుమార్, ముంజ రాజేంద్రప్రసాద్, బొద్దుపల్లి సంపత్, కుక్క వంశీ, మధూకర్, భగవత్, పూదరి హరీష్, కుక్క అంజి, జపతి శ్రీను, అరుణ్ షిండే, శివ సాయి, సతీష్, వినోద్, జస్వంత్ తదితరులున్నారు.

## కాంట్రాక్టు కార్మికులను కలిసిన ఐఎఫ్‌టియు నాయకులు

**రామగిరి, ప్రభాతవార్త:** బీహార్ రాష్ట్రంలోని కేహల్గాం ఎన్టీపీసీ కాంట్రాక్ట్ కార్మికులను ఐఎఫ్‌టియు రాష్ట్ర నాయకులు ఆకుల వెంకన్న ఆదివారం కలిశారు. ఈ సందర్భంగా వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాటి పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఆయన వెంట నాయకులు ఈ.నరేష్, ఎన్.సంజీవ్ తదితరులున్నారు.



# విజయం నాది కాదు...

మన గ్రామాభివృద్ధిని కోరుకునే మీ అందరిది.

కాకులమర్రి శ్రీలత, సర్పంచ్ ఏటూరునాగారం.

**ఏటూరునాగారం ప్రభాత వార్త.**



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో గెలుపొందిన సర్పంచ్ అభ్యర్థులు నేడు అధికారికంగా ప్రమాణ స్వీకారం చేయనున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఏటూరు నాగారం గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా బిఆర్ఎస్ తరపున అఖండ మెజారిటీతో సర్పంచ్ స్థానాన్ని కైవసం చేసుకున్న కాకులమర్రి శ్రీలత ఏటూరునాగారం గ్రామపంచాయతీ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ గెలుపు విజయం తనది కాదని.. ఏటూరు నాగారం గ్రామపంచాయతీ అభివృద్ధి కోరుకునే ప్రతి ఒక్కరిది అన్నారు.ఉన్న ఊరిపై మీకున్న మమకారాన్ని ఓటు రూపంలో చూపి సర్పంచ్‌గా గెలిపించి నందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. ఈ ఆనందాన్ని మీతో కలిసి పంచుకోవాలని నేడు ఒడగుడం ఆంజనేయ స్వామి గుడి దగ్గర నుంచి ఉదయం 9 గంటల నుంచి విజయోత్సవ ర్యాలీగా గ్రామపంచాయతీ దాకా ఉంటుందని,అనంతరం 11 గంటలకు ప్రమాణ స్వీకారం ఏర్పాటు చేస్తున్నామన్నారు. అందరూ వచ్చి ఈ వేడుకలో పాల్గొంటేనే ఈ విజయానికి పరిపూర్ణత లభిస్తుందనీ, అందరూ తప్పక రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు.

# మీ డబ్బు మీ హక్కుపై ప్రత్యేక అవగాహనా సదస్సు

డిసెంబర్ 23 న సదస్సు నిర్వహిస్తామన్న ఎల్డియం జి.జయ ప్రకాష్

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.**



10 సంవత్సరాల నుండి ఆయా ఖాతాలలోనే ఉండి ఇప్పటివరకు విడిపించని బ్యాంక్ పొదుపు సొమ్ము కోసం ఈ నెల 31 వరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని లీడ్ బ్యాంక్ మేనేజర్ జి. జయ ప్రకాష్ పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వ శాఖ పరిధిలో ఆర్థిక సేవల విభాగం ఆదేశాలకు అనుగుణంగా "మీ డబ్బు మీ హక్కు" అనే ఇతివృత్తంతో క్లెయిమ్ చేసుకొని ఆర్థికపరమైన ఆస్తులు (సొమ్ము) సమస్యను పరిష్కరించేందుకు చేపట్టిన కార్యక్రమము ఈ నెల 31 వరకు కొనసాగుతుందని లీడ్ బ్యాంక్ మేనేజర్ జి. జయ ప్రకాష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 10 సంవత్సరాలు ఆ పైన క్లెయిమ్ చేసుకోని బ్యాంక్ పొదుపులు, ఇన్సూరెన్స్ ఖాతాలు , తదితరాలు క్లెయిమ్ చేసుకోనేందుకు వీలు కల్పించాలనే లక్ష్యంతో ఆర్బిఐ , సెబీ, ఐ ఆర్ డి ఏ బాంకులు ఉమ్మడి శిబిరాలు నిర్వహిస్తాయిని ఇందులో బాగంగా ఈ నెల 23 వ తారీకున (మంగళవారం) జిల్లా కేంద్రంలోని సంక్షేమ భవన్ లో ఉదయం 11.00 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు శిబిరం నిర్వహించనట్లు ఎల్ డి ఎం తెలిపారు.ఆర్థిక పరమైన ఆస్తుల వాస్తవ యజమానులు వాటిని పొందేందుకు శిబిరంలో బ్యాంక్ శాఖ , భీమా సంస్థని , సంప్రదించి సలహాలు తీసుకొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఆలయ నిర్మాణానికి సహకరించిన దాతకు ఘన సత్కారం

**ప్రభాతవార్త ఏటూర్ నాగారం డిసెంబర్ 21:**




మండల కేంద్రంలోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయ ప్రాంగణంలో శివాలయ నిర్మాణానికి మూడు లక్షల రూపాయల విరాళాన్ని అందజేసిన హైదరాబాదుకు చెందిన ప్రముఖ సినీ నిర్మాత,ఎస్ ఎన్ ఆర్ అవెన్యూస్ అధినేత ఎస్ ఎన్ రెడ్డి నీ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సాదరంగా ఆహ్వానించి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వ హించిన అనంతరం వేదోక్త మంత్రోచ్ఛరణ ల నడుమ శాలువాతో ఘనంగా సత్కరించి స్వామివారి ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎన్ రెడ్డి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి త్వరలోనే మరికొంత ఆర్థిక సహాయాన్ని అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బొల్లాని గౌరి శంకర్, అల్లి శ్రీనివాస్ గురు స్వామి, జూపాక కృష్ణస్వామి, అప్పని శ్రీనివాస స్వామి, తుమ్మ మల్లారెడ్డి, సర్వ వెంకయ్య, కడి వెండి నరసింహ చారి, మాల ధారణ స్వాములు తదితరులు పాల్గొన్నారు

# ప్రమాణ స్వీకారాన్ని విజయవంతం చేయండి

మల్లంపల్లి సర్పంచ్ ల్యాద శ్యామ్ రావు.

**మల్లంపల్లి ప్రభాత వార్త.**



రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ 14న నిర్వహించిన సర్పంచ్ ఎన్నికలలో ములుగు జిల్లా మల్లంపల్లి గ్రామ సర్పంచిగా ల్యాద శ్యామ్ రావు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా శ్యామ్ రావు మాట్లాడుతూ నేడు మల్లంపల్లి గ్రామ సర్పంచిగా పదవి బాధ్యతలు స్వీకరిస్తున్న సందర్భంగా గ్రామంలోని పెద్దలు, మాజీ సర్పంచులు వార్డు మెంబర్లు యువకులు మహిళలు అన్ని వర్గాల వారు పెద్ద ఎత్తున తరలివచ్చి తన ప్రమాణ స్వీకారాన్నీ విజయవంతం చేయాలని కోరారు. రెండు సంవత్సరాల తర్వాత గ్రామపంచాయతీకి పాలకవర్గం ఏర్పడు తుందని గ్రామంలోని పెద్దలందరూ పాలకవర్గానికి సహకారం అందించి గ్రామాభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు.

# మేడారంకి పోటెత్తిన భక్తజనం

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.




మేడారం సమ్మక్క సారలమ్మ సన్నిధిలో ముందస్తుగా భక్తులు పెద్ద ఎత్తున మొక్కులు చెల్లించుకుంటున్నారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా పొరుగును ఉన్న ఛత్తీస్గఢ్ రాష్ట్రం నుంచి కూడా భక్తులు పెద్ద ఎత్తున వచ్చి సమ్మక్క సారలమ్మను దర్శించుకుంటున్నారు.గద్దెల ప్రాంగణంలో అభివృద్ధి పనులు జరుగుతుండడంతో ఆ ప్రాంగణమంతా దుమ్ములేస్తోంది. భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళనం

**ప్రభాతవార్త ఏ టూర్ నాగారం డిసెంబర్ 21:**



స్థానిక ఎస్ ఎల్ ఎన్ గార్డెన్ లో 1985 86 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్ననాటి మిత్రులు అందరూ ఒకే వేదికపై కలుసుకొని ఆప్యాయత పలకరింపులతో పులకరించి పోయారు. చదువుకున్న పాఠశాలను చిన్ననాటి మధురస్మృ తులను, గుర్తుకు తెచ్చుకుంటూ, ఆటపాటలతో సందడి చేశారు . అనంతరం ఆయా వృత్తుల్లో స్థిరపడినటువంటి వారి వివరాలను తెలుపుతూ కుటుంబ సభ్యుల వివరాలు పిల్లలు స్థిరపడినటువంటి ఉద్యోగాల వివరాలు తెలుపుతూ ఆనందంగా గడిపారు. అనంతరం విద్యా నేర్పినటువంటి గురువును శాలువా తో ఘనంగా సత్కరించి మెమెంటో అందజేశారు. ఈ సందర్భంగా విద్యాబుద్ధులు నేర్పినట్టువంటి ఉపాధ్యాయుడు సిద్ధం శెట్టి రామ గోవిందం మాట్లాడుతూ తాము విద్యాబుద్ధులు నేర్పిన విద్యార్థులు ఈరోజు పలువురు ఉన్నత స్థానాల్లో ఉండడం గర్వకారణంగా ఉందని అన్నారు. ఈరోజు ఈ కార్యక్రమానికి తోటి ఉపాధ్యాయులు అనుకూల పరిస్థితులు లేనందువల్ల రాలేకపోయారని అన్నారు. ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవలసిన విషయం ఏమనగా మనకు జన్మనిచ్చిన తల్లిదండ్రులను ,అత్తమామలను వృద్ధాప్యంలో వారికి సేవలు అందించాలని కొంతమంది తమ తల్లిదండ్రులను అనాథ శరణాలయాల్లో చేర్పిస్తున్నారని ఆ విధానానికి స్వస్తి పలకాలని ,వారి ఆలనా పాలనా చూసుకొని జన్మనిచ్చిన రుణాన్ని తీర్చుకోవాలని సూచించారు. ఈరోజు ఈ కార్యక్రమాన్ని ఇంత వైభవంగా నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. అనంతరం సకుటుంబంగా విచ్చేసిన జంటలను వేదికపైకి ఆహ్వానించి శాలువాలతో ఘనంగా సత్కరించి, మెమెంటోలు అందజేశారు. ఈ సందర్భంగా ప్రముఖ సినీ నిర్మాత, ఎస్ ఎన్ ఆర్ అవెన్యూస్ అధినేత ఎస్ ఎన్ రెడ్డి తోటి మిత్ర బృందానికి జ్యూట్ బ్యాగులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తుమ్మ మల్లారెడ్డి, జాస్తి శ్రీకాంత్, సర్వ వెంకయ్య, బొలుసాని గౌరీ శంకర్, అజ్మత్ ఖాన్ , తాడూరి రఘు, కడివెండి నరసింహ చారి, దిడ్డి మోహన్ రావు, మాదరి రామయ్య, పడమటింటి శ్రీనివాస్, ఆకుల సాంబయ్య, ప తేమొహమ్మద్, అశోక్, సాంబశివరావు, గఫర్ ఖాన్, అప్సర్ పా ష, జయ ,హైమావతి, సుజాత, పద్మ, సుహాసిని, తిరుమల ,చంద్రకళ, ప్రభావతి, సుజాత రాణి, తదితరులు పాల్గొన్నారు.

చొప్పదండి వార్త

# అయ్యప్ప మందిరంలో ఘనంగా పడిపూజ

మల్యాల, ప్రభాతవార్త



మల్యాల మండల కేంద్రంలోని మటమాంజనేయ స్వామి ఆలయం లోగ లహరిహర పుత్ర అయ్యప్ప మందిరంలో ఆదివారం అయ్యప్ప పడిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు, కన్నె స్వామి గాజుల మల్లేశం సుధా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు అయ్యప్ప స్వాములు మహిళలు పాల్గొన్నారు, ఈ సందర్భంగా, ప్రత్యేకించి అలంకరించిన వేదికపై అయ్యప్ప స్వామి వారికి మెట్లతో అలంకరించి విశిష్ట పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు, కార్యక్రమానికి దీక్షలు తీసుకున్న అయ్యప్ప స్వాముల తో పాటు అనేకమంది భక్తులు వచ్చి తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామివారిని దర్శించుకున్నారు,

# నేడు యథావిధిగా ప్రజావాణి కార్యక్రమం

జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్.

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.**



ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ఈ నెల 22వ తేదీ (సోమవారం) నుండి యథావిధిగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆదివారం ఒక ప్రక టనలో తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉండడం వల్ల ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియ ముగిసినందున ప్రజావాణి కార్యక్రమం తిరిగి యథావిధిగా కొనసాగుతుందని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# టీఎన్జీవోస్ యూనియన్ ములుగు జిల్లా ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.

టి ఎన్జీవోస్ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షులు పోలు.రాజు ఆధ్వర్యంలో శుక్రవారం టిఎన్జీవోస్ భవన్ ములుగులో ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు పోలు రాజు మాట్లాడుతూ ఏసుక్రీస్తు జన్మదిన సందర్భంగా క్రైస్తవ మతస్థులు ప్రపంచవ్యాప్తంగా ఎంతో పవిత్రంగా భావిస్తూ ప్రేమ శాంతి సంతోషాలను పంచుకోవడానికి జరుపుకునే వేడుక ఈ క్రిస్మస్ అన్నారు. ఈ సందర్భంగా యూనియన్ భవన్లో క్రిస్మస్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మేడి చైతన్య, అసోసియేట్ అధ్యక్షులు వి. ఉదయ్ కుమార్ రెడ్డి, కోశాధికారి అంబి కుమారస్వామి, ఉపాధ్యక్షులు కే.సరిత, ప్రదీప్ గద్దం రమాదేవి, అంగన్వాడి జిల్లా అధ్యక్షురాలు ఎనగందుల సునీత, పంచాయతీ సెక్రెటరీల ఫోరం జిల్లా అధ్యక్షులు పిట్టల రవి మరియు క్రైస్తవ ఉద్యోగులు యూనియన్ సభ్యులు పెద్ద సంఖ్యలో ఈ వేడుకలలో పాల్గొన్నారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం,శారీరక దృఢత్వం పెంపొందుతుంది

-ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**-ప్యారిస్ క్రికెట్ లీగ్ పోటీలను ప్రారంభించిన ప్రభుత్వ విప్**

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:





క్రీడలతో మానసిక ఉల్లాసం,శారీరక ద్రుఢత్వం లభిస్తుందనీ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు..ఆదివారం వేములవాడ పట్టణంలోని రెడ్డి కాలనీలో నిర్వహిస్తున్న శాంతి నగర్ ప్యారిస్ క్రికెట్ లీగ్ 2025 క్రికెట్ పోటీలను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటలు ఆడటం వల్ల శారీరక దృఢత్వం లభిస్తుందనీ తెలిపారు.మన ప్రాంతంలో అనేక మంది క్రీడాకారులకు నిలయంగా మారిందన్నారు. ఎల్లప్పుడూ క్రీడాకారులకు తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని, రానున్న రోజుల్లో రాష్ట్ర స్థాయి వాలీబాల్, కబడ్డి పోటీలు జిల్లా పరిధిలో నిర్వహించేందుకు తన వంతు ప్రోత్సాహం ఉంటుందన్నారు... రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడలకు పెద్ద పీట వేస్తున్నరని అందులో భాగంగా రాష్ట్రంలో క్రీడా యూనివర్సిటీని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. క్రీడాకారులు జీవితంలో ఏమైనా సమస్యలు ఎదురైతే వాటిని ఎదుర్కొనే ధైర్యం ఎక్కువగా ఉంటుందన్నారు.. సిరిసిల్ల ప్రాంతంలో మంత్రుల చేతుల మీదుగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారులను వెలికి తీయడానికి సీఎం కప్ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు పేర్కొన్నారు.

## బండపల్లి కిష్టంపేట రహదారికి మరమ్మత్తులు

చందుర్తి ప్రభాతవార్త:



చందుర్తి మండలం బండ పల్లికిష్టంపేట రహదారికి రెండు గ్రామల సర్పంచ్ లు ఆది వారం మరమత్తులు చేపట్టారు, ఈ రహదారి గుంత ల మాయంగా మారడంతో ద్విచక్ర వాహనాలు కూడ వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది , ఈ విషయాన్ని రెండు గ్రామాల ప్రజలు వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకువెళ్లగా స్పందించిన ఎమ్మెల్యే రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టాలని నీటిపారుదల శాఖ అధికారులు ఆదేశించడంతో అధికారులు రహదారిని శనివారం పరిశీలించారు, నీటిపారుదల శాఖ అధికారులు జెసిపిని ఏర్పాటు చేయడంతో బండపల్లి సర్పంచ్ కటకం మల్లేశం, కిష్టంపేట సర్పంచ్ మోకానపల్లి దేవరాజు ట్రాక్టర్లను సమ కూర్చారు.దీంతో గుంతల మయంగా ఉన్న రోడ్డుపై మొరం పోయడంతో రోడ్డు కాస్త బాగుపడింది,ఇప్పటికైనా ఈ రహదారికి పూర్తిస్థాయి మరమ్మత్తులు చేపట్టాలని రెండు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తాం

వేములవాడ ట్రాఫిక్ ఎస్ఐ రాజు

**-డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వారికి కౌన్సిలింగ్**

వేములవాడ టౌన్, ప్రభాతవార్త:



మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, తాగి పట్టుబడిన వారిపై కేసు నమోదు చేసి కోర్టులో ప్రవేశపెడితే జైలు శిక్షతోపాటు జరిమానా విధించడం జరుగుతుందని వేములవాడ పట్టణ ట్రాఫిక్ ఎస్సై సముద్రాల రాజు అన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వారితో ఆదివారం పట్టణ పోలీస్ స్టేషన్ లో ఎస్సై రాజు ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించి, ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎస్సై రాజు మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడిపితే తాగిన వారితోపాటు ఎదుటివారికి ప్రమాదం జరిగే అవకాశం ఉంటుందని తెలిపారు. ఇటీవల నిర్వహించిన డ్రంకన్ డ్రైవ్‌లో పట్టుబడ్డ దాదాపు 50 మందిని కోర్టులో ప్రవేశపెట్టినట్లు తెలిపారు

## నడుస్తున్న అంబులెన్స్‌లో ప్రసవం

పండంటి మగబిడ్డకు జన్మనిచ్చిన మహిళ

రుద్రంగి ప్రభాత వార్త:



సమయస్పూర్తితో వ్యవహరించిన 108 సిబ్బంది ఒక నిండు గర్భిణీకి అంబులెన్స్‌లోనే సురక్షితంగా ప్రసవం చేసి ప్రాణదాతలుగా నిలిచారు. వివరాల్లోకి వెళ్తే రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలం తుక్కయ్య తండ గ్రామానికి చెందిన కల్యాణి (23) కి ప్రసవ వేదన మొదలైంది. కుటుంబ సభ్యులు వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. అంబులెన్స్ వెంటనే అక్కడికి చేరుకుని బాధితురాలిని ఆసుపత్రికి తరలిస్తుండగా, మార్గమధ్యలోనే నొప్పులు అధికమయ్యాయి. పరిస్థితిని గమనించిన ఈఎంటి మర్రి ప్రశాంత్, పైలెట్ తోట నరేందర్ చాకచక్యంగా వ్యవహరించి అంబులెన్స్‌లోనే ప్రసవం చేశారు. కల్యాణి పండంటి మగబిడ్డకు జన్మనిచ్చింది. అనంతరం తల్లిని, బిడ్డను మెరుగైన వైద్యం కోసం వేములవాడ ఏరియా ఆసుపత్రికి తరలించి అడ్మిట్ చేశారు. ప్రస్తుతం తల్లి, బిడ్డ ఇద్దరూ క్షేమంగా ఉన్నారని వైద్యులు తెలిపారు. సమయానికి స్పందించి పురిటి నొప్పులతో బాధపడుతున్న మహిళకు పురుడు పోసిన 108 సిబ్బందిని బాధితురాలి కుటుంబ సభ్యులు మరియు గ్రామస్తులు అభినందించారు.

## అయ్యప్ప స్వామి పడిపూజలో పాల్గొన్న ప్రభుత్వ విప్

రుద్రంగి ప్రభాత వార్త:



రుద్రంగి మండల కేంద్రంలో అయ్యప్ప సేవ సమితి వారి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పూజ మహోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎంఎల్ఏ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప స్వామి వారి ఆశీస్సులతో ప్రజలంతా సంతోషంగా, క్షుభిక్షంగా ఉండాలని వేడుకున్నాట్లు తెలిపారు. కాగా మహా పడి పూజ కార్యక్రమానికి వచ్చిన భక్తులకు అయ్యప్ప సేవాసమితి ఆధ్వర్యంలో అన్నదానం చేసారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, పలువురు ప్రజాప్రతి నిధులు పాల్గొన్నారు.




## ఇందిరమ్మఇళ్లతో ప్రజల సొంత ఇంటి కల నెరవేరుతుంది

**-రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్

వేములవాడ టౌన్, ప్రభాతవార్త:





ఇందిరమ్మఇళ్లు తో ప్రజల గృహకలలు సాకారం అవుతున్నాయని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.. ఆదివారం వేములవాడ పట్టణంలోనీ బాలనగర్ లో ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని లబ్దిదారులకు నూతన వస్త్రాలు అందజేసి వారికి శుభాకాంక్షలు తెలిపారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ఇందిరమ్మ రాజ్యంలో ప్రజల కలలు సాకారం అవుతున్న రోజులు ఇవే అన్నారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని,ఇందిరమ్మ ఇళ్ల పథకం వల్ల ప్రజల జీవితాల్లో వెలుగులు పూస్తున్నాయని,ప్రతి కుటుంబం సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పుల్కం రాజు, కనికారపు రాకేష్, తోటరాజు తదితరులు పాల్గొన్నారు.

## దీర్ఘకాలిక కేసులలో రాజీయే రాజమార్గం

**-సీనియర్ సివిల్ జడ్జి అజయ్ కుమార్ జాదవ్**

**-వేములవాడ కోర్టులో జాతీయ లోక్ అదాలత్**

వేములవాడ టౌన్, ప్రభాతవార్త:

లోక్ అదాలత్ లను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని, రాజీయే రాజమార్గమని వేములవాడ సీనియర్ సివిల్ జడ్జి అజయ్ కుమార్ జాదవ్ అన్నారు. ఆదివారం జాతీయ లోక్ అదాలత్ లో భాగంగా వేములవాడ కోర్టులో రాజి కుదుర్చుకున్న కేసులను పరిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏళ్ల తరబడి కోర్టుల చుట్టు తిరిగి సమయాన్ని వృధా చేయకుండా, ఇబ్బంది పడకుండా రాజీ కుదుర్చుకునే కేసులను పరిష్కరించుకొని ప్రశాంతంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి జ్యోతిర్మయి, వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం, ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణ రెడ్డి, సీనియర్ జూనియర్ సివిల్ కోర్టు ఏపీపీలు అవధూత రజనీకాంత్, పెద్ది విక్రాంత్, లోక్ అదాలత్ సభ్యులు నాగుల సత్యనారాయణ, నేరెళ్ల తిరుమల్ గౌడ్, పొత్తూరు అనిల్ కుమార్, నక్క దివాకర్,న్యాయవాదులు పాల్గొన్నారు.



## నూతన పాలకవర్గాన్ని సన్మానించిన
# యాదవ సంఘం నాయకులు

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండలం కోనరావుపేట గ్రామంలో ఆదివారం రోజున నూతన పాలకవర్గాన్ని యాదవ సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా నూతన సర్పంచ్ గా ఎన్నికైన నల్ల నరేందర్ రెడ్డి ని,నూతన ఉప సర్పంచ్ గా ఎన్నికైన కత్తెర్ల రాయమల్లు ని, వార్డు సభ్యులు ఆవుల కవిత,సంఘసాని విమల,మల్లారపు సాయి కిషోర్,మల్లారపు రవీందర్,దాడి గట్టయ్య,దాడి కుమార్,గాండ్ల సంధ్య లను యాదవ సంఘం నాయకులు శాలువాతో సన్మానించి రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు ఆశించి గ్రామానికి మరింత సేవలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆవుల రామయ్య,ఆవుల పోచాలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి స్నేహితుల ఆర్థిక సహాయం

నల్లబెల్లి, డిసెంబర్ 21, ప్రభాతవార్త

ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పాత్రికేయుడు రొట్టె సురేష్ కుటుంబానికి (చిన్ననాటి మిత్రులు) 2005 సంవత్సరం 10వ తరగతి మిత్రులు ఏకమై ఆదివారం 20 వేల రూపాయలను అందజేశారు. అనంతరం మృతుడు కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గత నాలుగు సంవత్సరాల క్రితం తల్లి మృతి చెందడంతో పాటు ఇటీవల తండ్రి మృతి చెందడంతో వారి పిల్లలు అనాథలుగా మారడం పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన స్నేహితులు. తన స్నేహితుడి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బత్తుల రాజేష్ చాంద్ పాషా, రఘు, నగేష్, విజయ్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో ప్రమాణ స్వీకరోత్సవాలు జరపాలి

భూపాలపల్లి, డిసెంబర్ 21, ప్రభాతవార్త

భూపాలపల్లి మండల పరిధిలోని గ్రామపంచాయతీలలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవాలు జరగనున్న నేపథ్యంలో, ఆయా కార్యక్రమాలను ప్రజలు, ఎన్నికైన ప్రజాప్రతినిధులు అందరూ ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ నరేష్ కుమార్ కోరారు. ప్రమాణ స్వీకార కార్యక్రమాలు వేడుకల సందర్భంగా డీజేలు, భారీ శబ్ద వ్యవస్థలు వినియోగించరాదని, అలాగే ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా ర్యాలీలు, రోడ్లపై ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించే చర్యలు చేపట్టరాదని సూచించారు. పోలీస్ నిబంధనలను అతిక్రమించి నట్లయితే, సంబంధిత వ్యక్తులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయని స్పష్టం చేశారు. గ్రామ ప్రజలు, ఎన్నికైన ప్రజాప్రతినిధులు అందరూ పోలీస్ శాఖకు సహకరించి, శాంతియుతంగా ప్రమాణ స్వీకారోత్సవాలను విజయవంతంగా నిర్వహించుకోవాలని భూపాలపల్లి ఇన్‌స్పెక్టర్ డి. నరేష్ కుమార్ తెలిపారు.

## ఉద్దేశ్యంగా పూర్వకంగా గాంధీ పేరు తొలగింపు

### -కాంగ్రెస్ ఆద్వర్యంలో నిరసన ధర్నా

భూపాలపల్లి, డిసెంబర్21, ప్రభాతవార్త

మహాత్మగాంధీ పేరును జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నుండి గాంధీ పేరును ఉద్దేశ్యంగా పూర్వకంగా తొలగించారని భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణరావు అన్నారు. జయశంకర్ భూపాలపల్లి పట్టణంలోని గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ జిల్లా అద్యక్షుడు బట్టు కర్ణాకర్ నేతృత్వంలో నిరసన కార్యక్రమంను చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పథకంకు జాతిపిత పేరు సరైందని ఆయన పేరు పెట్టడం జరిగిందని, బీజేపీ ప్రభుత్వం పేదల పొట్ట కొట్టాలని ప్రయత్నిస్తోందన్నారు. ఉపాధి హామీ పథకంను నీరు కార్చటం కోసం పేరు మార్చారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అద్యక్షులు ఇస్లావత్ దేవన్, నాయకులు బుర్ర కోమురయ్య, దాట్ల శ్రీనివాస్, పిప్పాల రాజేందర్, క్యాతరాజు సాంబమూర్తి, గూట్ల తిరుపతి, సుంకరి రాంచంద్రయ్య, కుమారస్వామి, భువన్‌సుందర్, అంబాల శ్రీనివాస్, ఇర్ఫాన్, మాలతి తదితరులు పాల్గొన్నారు.

# 13 మందికి ఉచిత కంటి ఆపరేషన్లు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త





జగిత్యాల పావని కంటి ఆసుపత్రి మరియు ఆపి,రోటరీ క్లబ్ జగిత్యాల ఆధ్వర్యం లో జగిత్యాల నియోజకవర్గానికి చెందిన నిరుపేదలు 13 మంవివి సి దికి ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అనంతరం ఉచిత కళ్ళ అద్దాలు,మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డా.విజయ్,శ్రీనివాస్ రావు,ఆసుపత్రిసిబ్బంది,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుడు కుటుంబాన్ని పరామర్శించిన
# ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త;





జగిత్యాల బాస్కెట్ బాల్ క్రీడాకారుడు, కోచ్ శ్రీరామ్ తండ్రి రిటైర్డ్ ఆర్ టి సి డ్రైవర్ కే.ప్రభాకర్ మరణించగా వారి కుటుంబ సభ్యులను జగిత్యాల విద్యానగర్‌లో పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన జగి త్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ వెంట నాయకులు డిష్ జగన్ చెట్పల్లి సుధాకర్ పిట్ట ధర్మరాజు చిట్ల మనోహర్ జంగిలి శశి, చందా సాయి తదితరులు ఉన్నారు.

## సంజీవరావు సేవలు మరువలేనివి

భూపాలపల్లి, డిసెంబర్21, ప్రభాతవార్త

భారత్ స్కౌట్ అండ్ గైడ్స్‌లో సీనియర్ లీడర్‌గా దాసారపు సంజీవరావు సేవలు మరువలేనివని సీనియర్ లీడర్ వి శ్రీనివాసరావు అన్నారు. సంజీవరావు అకాల మరణం పట్ల భూపాలపల్లి పట్టణంలోని స్కౌట్ ఆఫీస్‌లో సంతాపసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మృతి పట్ల సంతాప సూచకంగా రెండు నిమిషాలు మౌనం పాటించి కొవ్వత్తుల ర్యాలీ నిర్వహించారు. 20 ఏళ్లుగా స్కౌట్‌లో సంజీవరావు విశిష్ట సేవలను అందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజమౌళి, సూర్య, తిరుపతి, రేణుక తదితరులు పాల్గొన్నారు.



# మంథని వార్త

## పెరిక సంఘం నూతన కమిటీ ఏకగ్రీవం

యైటింక్లయిన్ కాలనీ, ప్రభాతవార్త:



పెరిక సంఘం కాలనీ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యింది. ఆదివారం పెరిక సంఘం సర్వసభ్య సమావేశం రాష్ట్ర నాయకుడు లగిశెట్టి చంద్రమోళి, బత్తుల రమేష్ ఆధ్వర్యంలో జరిగింది. గౌరవ అధ్యక్షులుగా లగిశెట్టి చంద్ర మోళి, అధ్యక్షులుగా మండ సాయి ప్రణీత్, ప్రధాన కార్యదర్శిగా గోపతి రమేష్, ఉపాధ్య క్షులుగా రావుల సందీప్, కోశాధికారిగా దుండె ప్రశాంత్, జాయింట్ సెక్రటరీగా బుద్ధె రాము ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు ఎంబాడి పోశం, లగ్గిశెట్టి ప్రకాష్, చంద్రయ్య, జిల్లా ఉపాధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు గొర్ల వెంకట రమణ, కిలిశెట్టి సాయికృష్ణ, గోపతి కుమార్, మోటపలుకుల మహేందర్, చల్లా మహేష్, దాసరి విజయ్ తదితరులున్నారు.

# రాజీ మార్గమే.. రాజా మార్గం

### -జిల్లా అదనపు న్యాయమూర్తి కే.స్వప్న రాణి

పెద్దపల్లి, ప్రభాతవార్త:



రాజీ మార్గమే.. రాజా మార్గమని జిల్లా అదనపు న్యాయమూర్తి కే.స్వప్న రాణి అన్నారు. ఆదివారం జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అదనపు న్యాయమూర్తి మాట్లాడుతూ రాజీ మార్గంలోనే సత్వర పరిష్కారం దొరుకుతుందన్నారు. దీంతో విలువైన సమయం వృథా అవ్వదని, ఇరు వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. కాగా ఈ జాతీయ లోక్ అదాలత్‌లో సుల్తానాబాద్ కోర్టు పరిధిలో 98, గోదావరిఖనిలో 1010, ఓదెలలో 48, పెద్దపల్లిలో 482 కేసులు సెటిల్ అయ్యాయి. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి మంజూల, డిసిపి రాంరెడ్డి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ డొంకె రవీందర్, లోక్ అదాలత్ సభ్యులు కె.శ్రీధర్, ఎసిపి గజ్జి కృష్ణ, సిఐ ప్రవీణ్ కుమార్, ట్రాఫిక్ సిఐ శ్రీనివాస్, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ సభ్యులు సంకీర్తన తదితరులున్నారు.

# తహశీల్దార్ పరామర్శ

రామగిరి, ప్రభాతవార్త:



రామగిరి మండలం ఆదివారంపేట గ్రామానికి చెందిన మైదం వరప్రసాద్, మహేశ్వర్, నాగేశ్వర్ తల్లి లలితమ్మ ఇటీవల మృతి చెందగా అంతర్గాం తహశీల్దార్ తూం రవీందర్ పటేల్ ఆదివారం పరామర్శించారు. మృతురాలి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

# సామాజిక సేవతో సంతృప్తి లభిస్తుంది

### -రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జువ్వాడి శ్రీదేవి

ధర్మపురి,ప్రభాతవార్త.

సామాజిక సేవను బాధ్యతగా భావించాలని, సామాజిక సేవతో సంతృప్తి లభిస్తుందని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జువ్వాడి శ్రీదేవి అన్నారు. అమెరికన్ తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు ప్రహరి గోడ నిర్మించడంతోపాటు ఆర్వో ప్లాంట్ ను బహుకరించగా, ఆదివారం వాటిని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి శ్రీదేవి మాట్లాడుతూ తను జన్మించిన గ్రామంలో సేవా కార్యక్రమానికి హాజరవడం సంతోషంగా ఉందని, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సహాయం అందించడం గొప్ప కార్యక్రమమని,అందుకోసం ముందుకు వచ్చిన అమెరికన్ తెలుగు అసోసియేషన్ బాధ్యులను అభినందించారు. తాను సైతం చిన్నతనంలో ఇదే గ్రామంలో విద్యను అభ్యసించానని, పుట్టిన ఊరు అభివృద్ధి కోసం తన వంతు సైతం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తన తండ్రి జువ్వాడి సూర్యారావు గ్రామ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని, తాను మరణించే వరకు ఇదే గ్రామంలో నివాసమున్నారని గుర్తు చేశారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజా గౌడ్,జిల్లా విద్యాధికారి రాము, తహసిల్దార్ శ్రీనివాస్, ఎంఈఓ సీతలక్ష్మి, గ్రామ సర్పంచ్ నలుమాసు





పుష్పలత,అమెరికన్ తెలుగు అసోసియేషన్ బాధ్యులు జయచర్ల,సతీష్ రెడ్డి,నిర్మల్ జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు శ్రీహరి రావు,మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ చిలుముల లావణ్య,ఆలయ కమిటీ చైర్మన్ జక్కు రవీందర్, దేవస్థానం మాజీ చైర్మన్ జువ్వాడి కృష్ణారావు, సంగనభట్ల దినేష్, మాజీ ఎంపీపీ సొల్ల భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త

## క్రీడల్లో మైనారిటీ బాలికల పాఠశాల విద్యార్థినీల ప్రతిభ


ధర్మపురి, ప్రభాతవార్త:



కరీంనగర్ లో నిర్వహించిన జిల్లా స్థాయి ఛాంపియన్షిప్ ఆటలు, క్రీడా పోటీల్లో ధర్మపురికి చెందిన మైనారిటీ పాఠశాల విద్యార్థినీలు ప్రతిభ కనబరిచి, విజయం సాధించారు.క్రీడా పోటీల్లో పాల్గొన్న లస్మిత ,ఎస్.కె సాదుల్లి, ఆర్. అక్షయ,ఏ.ప్రవల్లిక,జే. అక్షర, ఆర్.హరిణి,పి.అక్షిత,పి ప్రేమ లత, ముస్కాన్‌లు ప్రతిభ కనబరిచి అథ్లెటిక్ ఛాంపియన్స్ గా నిలిచారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్ జ్యోతి, పి ఈ టి జి.భారతి తోపాటు ఉపాధ్యాయ బృందం సదరు విద్యార్థినులను అభినందించారు.

## వెనుగుమట్లలో మహా పడి పూజ మహోత్సవం

గొల్లపల్లి, ప్రభాతవార్త :



అయ్యప్ప స్వామి పడి పూజ మహోత్సవాన్ని మండలంలోని వేణుగుమట్ల గ్రామంలోనీ శ్రీ భక్తమార్కండేయ స్వామి ఆలయం లో భక్తులు,అయ్యప్ప స్వాములు వైభవంగా నిర్వహించారు. మార్త గంగాధర్, బండారి శ్రీనివాస్ ఆద్వర్యం లో ఆదివారం శ్రీ అయ్యప్ప స్వామి మహా పడి పూజ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్వామి వారి 18 మెట్లను పూల మాలలతో అలంకరించి గణపతి, కుమార స్వామి గణపతి పూజతో పూజలు ప్రారంభించారు. అయ్యప్ప నామస్మరణంతో ఈ ప్రాంతమతా మారుమోగింది. కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. అయ్యప్ప భక్తులు, భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో బండారి శ్రీనివాస్,మార్తా గంగాధర్, ఆలయ కమిటీ చైర్మన్ వాసం తిరుపతి ,పద్మశాలి సంఘం సభ్యులు గాజెంగి శ్రీనివాస్,స్వర్గం లక్ష్మీనారాయణ,అలిశెట్టి మల్లేశం,మార్తా భీమయ్య,వాసం శ్రీనివాస్,సామల జలందర్,మార్తా దశరథం ,పొన్నం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## దొంగ మల్లన్నను దర్శించుకున్న మాజీ మంత్రి

గొల్లపల్లి, ప్రభాతవార్త :



దొంగమల్లన్న ఆలయం మల్లిఖార్జున స్వామిని దర్శించుకున్న మాజీ మంత్రి జీవన్ రెడ్డి.ఆలయ అర్చకులు, కమిటి సభ్యులు సాదర స్వాగతం పలికారు.అర్చకులు రాజేంద్ర శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ ఉత్సవ కమిటీ ఆద్వర్యం లో శాలువాతో సత్కరించి స్వామి వారి తీర్థ ప్రస్నాద అందజేశారు. అనంతరం నిలువెత్తు బంగారం(బెల్లం)పంచి పెట్టారు.అందరిని చల్లంగా చూడాలని మొక్కుకున్నారు.ఆలయ ఫౌండర్ ట్రస్టీ కొండూరు శాంతయ్య, ఈ వో ముద్దం విక్రమ్ గౌడ్, ఉత్సవ కమిటీ సభ్యులు,మార్కెట్ చైర్మన్ భీమ సంతోష్, బీబీరాజపల్లి సర్పంచ్ ఓరగంటి తిరుపతి,మాజీ సర్పంచ్ శనిగరపు మల్లేశం, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు తాండ్ర సురేందర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు రాపల్లి గంగన్న, కొండ్ర గంగరెడ్డి, ఈర్నాల రాజేశ్వర్, చిర్ర దిలీప్,లంబ లక్ష్మణ్,కిష్టంపేట రమేష్ రెడ్డి,రాజిరెడ్డి,సత్తయ్య,మిట్టపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు

## నృసింహాలయంలో హైకోర్టు న్యాయమూర్తి పూజలు

ధర్మపురి, ప్రభాతవార్త:

ధర్మపురి లక్ష్మీనరసింహాస్వామి ఆలయాన్ని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు





న్యాయమూర్తి జువ్వాడి శ్రీదేవి ఆదివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీదేవి దంపతులు ఆలయంలోకి రాగానే దేవస్థానం అర్చకులు, అధికారులు వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆలయంలోకి ఆహ్వానించారు. అనంతరం దేవాలయంలోని అన్ని ఆలయాల్లో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి,ఆశీర్వచనం చేశారు.అలాగే దేవస్థానం పాలకమండలి అధ్యక్షులు జక్కు రవీందర్ శ్రీ స్వామివారి శేషవస్త్రంతోపాటు,ప్రసాదాన్ని వారికి అందించారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం మాజీ చైర్మన్ సంగనభట్ల దినేష్, అమెరికన్ తెలుగు అసోసియేషన్ సభ్యులు,దేవస్థానం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆప్కారి శాఖ కార్యాలయంలో వాహనాలకు ఈనెల 23న వేలం పాట

ధర్మపురి, ప్రభాతవార్త.

అప్కారి శాఖకు సంబంధించి వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలకు ఈనెల 23న వేలంపాట నిర్వహించడం జరుగుతుందని ఇంచార్జ్ ఎక్సైజ్ సీఐ జమీల్ ఆదివారం ఒక ప్రకటన తెలిపారు. ఉదయం 11 గం.కు వేలంపాట నిర్వహించడం జరుగుతుందని,ఇట్టి వేలంలో పాల్గొనాలనుకునేవారు 50 శాతం రుసుము చెల్లించి పాల్గొనాల్సి ఉంటుందని ప్రకటనలో ఆయన పేర్కొన్నారు.

## ఎన్టీఆర్ నగర్లో గుడిసెలు దగ్ధం

నర్సంపేట, డిసెంబర్ 21, ప్రభాతవార్త

పట్టణ శివారు ఎన్టీఆర్ నగర్లో ప్రమాదవశాత్తు గుడిసెలు దగ్ధమైన సంఘటన ఆదివారం నెలకొంది. సర్వేనెంబర్ 111 లో 2021 సంవత్సరంలో కొంతమంది నిరుపేదలు గుడిసెలు వేసుకున్నారు. కాగా గుడిసెలకు పట్టాలు ఇవ్వాలని గత కొన్ని సంవత్సరాల నుంచి డిటిబిఆర్పి పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో నవంబర్ 26న స్థానిక తహసిల్దార్ ఆధ్వర్యంలో గుడిసెలు వేసుకున్న స్థలాన్ని సర్వే నిర్వహించారు. కాగా పట్టణానికి చెందిన వేల్పుల కన్నయ్య దంపతులు కావాలని గుడిసెలు దగ్ధం చేశారని డిపిఆర్పి పార్టీ నాయకులు ఆరోపిస్తున్నారు.

## నేడు గ్రామ పాలకుల ప్రమాణ స్వీకారం

మహదేవపూర్, డిసెంబర్ 21, ప్రభాతవార్త

మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో గల గ్రామ పంచాయతీ కార్యాలయంలో నేడు ఉదయం 10గంటలకు స్పెషల్ ఆఫీసర్, తహశీల్దార్ రామారావు ఆధ్వర్యంలో సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. కావున అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ఘనంగా వైయస్ జగన్ జన్మదిన వేడుకలు

మధిర ఆగస్టు 21 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్ సీపీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలనుజగన్మోహన్ రెడ్డి అభిమాన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని వైఎస్ఆర్ జంక్షన్ లో నిర్వహించిన కార్యక్రమంలో తొలుత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## చాకలి ఐలమ్మ విగ్రహాన్ని వెంటనే ఆవిష్కరించాలి

నల్లబెల్లి, డిసెంబర్ 21, ప్రభాతవార్త

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు (చిట్యాల )చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఇటీవల మండల కేంద్రంలోని ఏర్పాటు చేయడం జరిగిందని. ఆ మహనుభావుడు విగ్రహాన్ని వెంటనే ఆవిష్కరించాలని తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య ప్రముఖులను కోరారు.

# ప్రత్యేకాధికారుల పాలనలో పడకేసిన పల్లె ప్రకృతి వనం..!

■నిర్వహణ లేకపోవడంతో అడవిని తలపిస్తున్న వైనం

■అధికారుల నిర్లక్ష్యంతో ప్రజా ధనం వృథా

ముత్తారం, ప్రభాతవార్త:





గత రెండేళ్ల ప్రత్యేకాధికారుల పాలనలో పల్లె ప్రకృతి వనం నిర్వహణ పడకేసింది. ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గత ప్రభుత్వం హయాంలో దాదాపు 4 ఎకరాల విస్తీర్ణంలో పల్లె ప్రకృతి వనం ఏర్పాటు చేశారు. ఈ వనంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద సుమారు 4వేల మొక్కలు నాటించి కూలీలకు వేతనాలు చెల్లించారు. గ్రామ పంచాయతీ ట్రాక్టర్ ద్వారా మొక్కలకు నీరు పట్టిస్తూ ప్రారంభ దశలో హడావుడి చేశారు. అయితే సర్పంచ్‌ల పాలన ముగియడంతో ఆ తరువాత కొలువు దీరిన ప్రత్యేధికారుల పాలనలో రెండేళ్లుగా ఆ పల్లె ప్రకృతి వనాన్ని గాలికి వదిలేశారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం ప్రవేశ ద్వారాలు, బోర్డులు ఉన్నప్పటికీ లోపల గడ్డి, ముళ్ల పెరిగి పార్క్ గుర్తు పట్టలేని స్థితికి చేరిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. లక్షల రూపాయల ప్రజా ధనం ఖర్చు చేసి ఏర్పాటు చేసిన ఈ పల్లె ప్రకృతి వనం నిర్వహణ లేకపోవడంతో అడవిని తలపిస్తుందని విమర్శలు గుప్పిస్తున్నారు. పార్క్ సంరక్షణ బాధ్యత ఉన్న పంచాయతీ సెక్రటరీ నిర్లక్ష్యమే ఈ దుస్థితికి కారణమని ఆరోపణలు సైతం వినిపిస్తున్నాయి. ఈ పల్లె ప్రకృతి వనం విషయంలో మండల పంచాయతీ, జిల్లా పంచాయతీ అధికారులు కూడా చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని మండిపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వలక్ష్యం

-రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

-పల్లిమక్తలో అంబేద్కర్ భవనాన్ని ప్రారంభం

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



ప్రజా సంక్షేమమే ప్రభుత్వం లక్ష్యమని రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.ఆదివారం కోనరావుపేట మండలం పల్లిమక్త గ్రామంలో అంబేద్కర్ భవనాన్ని ఆయనప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచన విధానం ముందుకు తీసుకుపోవాలన్నారు.బోధించు,సమీకరించు, పోరాడు అంటూ అంబేద్కర్ సమాజంలో జరుగుతున్న వాటిపై ప్రజలకు అవగాహన కల్పించారన్నారు. భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత ప్రజల కోసం రాజ్యాంగం రచించారని అన్నారు.వేములవాడ నియోజకవర్గాన్ని, కోనరావుపేట మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు.మల్కాపేట రిజర్వాయరు మెయిన్ కెనాల్ ద్వారా ఎల్లారెడ్డిపేటలో సాగు నీరు అందించడం జరిగిందన్నారు.ఎడమ కాల్వ ద్వారా మారుపాక వరకు సాగునీరు అందిస్తున్నామన్నారు.రానున్న వేసవి కాలం దృష్ట్యా ప్రాజెక్టు లో నీటిని నిల్వ చేసుకోవడం జరిగిందన్నారు.మండల పరిధిలో నాగారం, మంగళపల్లి గ్రామాలకు రోడ్డు నిర్మాణం చేపట్టడం జరిగిందన్నా రు.నూతన బ్రిడ్జిల నిర్మాణం త్వరలోనే చేపడుతామన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా సంక్షేమం ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని,గ్రామాల్లో పేద ప్రజలకు పక్కా ఇల్లు ఉండాలని, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు.గత ప్రభుత్వం ఇచ్చిన పథకాలను రద్దు చేయకుండా నూతన పథకాలను ప్రవేశపెట్టి అమలుచేస్తున్నామన్నారు.పల్లిమక్తా గ్రామంలో గ్రామ పంచాయతీ భవనం నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జిన్న అనూష అనిల్, కిషన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్లయ్య, వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్, డైరెక్టర్ నాయిని ప్రభాకర్ రెడ్డి, అంబేద్కర్ సంఘం నాయకులు, వార్డు సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

# నేడే... తొలి అడుగు పెట్టనున్న పంచాయతీ సారథులు

మల్యాల, ప్రభాతవార్త

■నేడు ప్రమాణస్వీకారాల పండుగ

■పల్లెల్లో భారీగా వేడుకల ఏర్పాట్లు

■ఉత్సాహంగా నూతన పాలక వర్గాలు

■అభిమానుల ఫ్లెక్సీలతో హంగామా

గ్రామానికి ప్రథమ పౌరుడు సర్పంచ్,,,,, అయితే వీరి ఎన్నికకు




పంచాయతీ ఎన్నికలు జరిగి విజయాలు సాధించగా, ఎన్నికల ప్రక్రియ కోడ్ కూడా ముగిసింది, దీంతో కొత్తగా ఎన్నికైన పాలకవర్గాలకు ఈనెల 22 సోమవారం ప్రమాణ స్వీకారాలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది, అయితే,ఎన్నడూ లేనట్టు ఈసారి గ్రామపంచాయతీ పాలక మండలి ప్రమాణ స్వీకారం కార్యక్రమాలకు భారీ ఏర్పాట్లు చేసుకుంటున్నారు, దీంతో గ్రామాలన్నీ పండుగ వాతావరణం లో మునిగి తేలుతున్నాయి, రాష్ట్ర వ్యాప్తంగా మూడు విడుదలగా జరిగిన పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచులు, ఉప సర్పంచ్లు, వార్డు సభ్యులు ఎన్నిక కాగా, ప్రభుత్వం సోమవారం నిర్వహించనున్న ప్రమాణ స్వీకార కార్యక్రమానికి పెద్ద ఎత్తున జనాన్ని రప్పించేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు, గ్రామ పంచాయతీలలో గవ్వలేనప్పటికీ కొత్తగా ఎన్నికైన పాలకవర్గాలు తామేమీ తక్కువ లేమని, ఏర్పాట్లను ఘనంగా ఉండాలని, జన సమీకరణ పాటు వచ్చిన వారందరికీ ఆతిథ్యం తగ్గకుండా ఉండాలని ,కార్యక్రమం సక్సెస్ కావాలని ఖర్చుకు వెనకాడకుండా భారీ ఏర్పాట్లు చేసుకుంటున్నారు, ఇదిలా ఉండగా, గ్రామపంచాయతీ ఆధ్యర్యంలో నిర్వ హించే గౌరవప్ర దమైన ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ఆయా పం చాయతీ కార్య దర్శులు చేపట్ట నుండగా, నిబంధన మేర కు కొత్తపాలక వర్గాలకు అధికారికంగా ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని జరిపి వారిని సన్మానిస్తారు, అనంతరం సమావేశ గదిలో సర్పంచ్ తో సభ్యులు సమావేశం జరుపుకుంటారు, అయితే కొందరు ఈ కార్యక్రమాన్ని భారీ ఎత్తున చేపట్టి తమ పలుకుబడి చూపేందుకు సన్నాహాలు చేస్తున్నారు, ప్రమాణ స్వీకారం మహోత్సవానికి కుటుంబ సభ్యులు, బంధు వర్గాలు, స్నేహితులు, కుల సంఘాలు, అన్ని వర్గాల ప్రజలను ఆహ్వానిస్తున్నట్టు తెలిసింది, కొందరు ఆహ్వాన పత్రికలు పంచుకున్నారు, అంతేకాకుండా కొన్ని గ్రామాలలో ఈ కార్యక్రమం హాజరైన వారందరికీ భోజన ఏర్పాట్లు మర్యాదలు కూడా చేసేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిసింది, భారీ సంఖ్యలో ప్రజలు హాజరైతే వారికి ఏర్పాట్లు ఎలా చేయాలో కొందరు కార్యదర్శులు ఆందోళన చెందుతున్నారు, ఇప్పటికే గ్రామాల్లో తమ ప్రమాణ స్వీకారానికి వివిధ పార్టీల అభిమాన నాయకుల తో కూడిన ఆహ్వానం, శుభాకాంక్షల ఫ్లెక్సీలను భారీగా ఏర్పాటుకు రంగం సిద్ధం చేసుకున్నారు,కొందరు గ్రామ పంచాయతీ లలో పాత సీటు,ఫర్నిచర్ కూడా కొత్తగా తెప్పించి ఆ సీట్ లోనే కూర్చోవాలని అందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు,ఏదేమైనా, సర్పంచ్ ఎన్నికలు జరగడం గ్రామాల్లో ప్రజలకు అటు గెలుపొందిన వారికి కొత్త ఉత్సాహం నింపగా, ప్రమాణ స్వీకారం రోజు పండగలా వాతావరణం నెలకొంది,

# చొప్పదండి ఎమ్మెల్యేను కలిసిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి

కొడిమ్యాల, ప్రభాతవార్త:




ఇటీవల నూతన జగిత్యాల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన డా. ఆకుల శ్రీనివాస్ చొప్పదండి నియోజకవర్గ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యంకు పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. డా. ఆకుల శ్రీనివాస్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిగా నియామకమైన సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అభినందనలు తెలియజేశారు. జిల్లాలో ప్రజారోగ్య సేవలను మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపవైద్యాధికారి డా. ఎన్. శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పివి సేవలు.. మన దేశంలో చిరస్థాయిగా నిలిచిపోతాయి : ఒడితల ప్రణవ్

హుజురాబాద్‌లో అట్టహాసంగా పివి విగ్రహావిష్కరణ..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:



భారత మాజీ ప్రధాని స్వర్గీయ పాములపర్తి వెంకట నర్సింహారావు (పివి) మన దేశానికి ఒక టివి అని, దేశంలో అనేక సంస్కరణలు చేపట్టి భారత ఆర్థిక రంగాన్ని బలోపేతం చేసి ప్రపంచ దేశాల సరసన నిలిపిన ఘనత పివి నర్సింహారావుకే దుక్కుతుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ అన్నారు. ఆదివారం కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణంలో దివంగత నేత పివి నర్సింహారావు విగ్రహానికి సైదాపూర్ రోడ్‌లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పివి తనయుడు పివి ప్రభాకర్‌రావు, మాజీ మంత్రి కెప్టెన్ లక్ష్మీకాంతారావులు హాజరుకాగా, ప్రభాకర్‌రావు, ఒడితల ప్రణవ్ చేతుల మీదుగా విగ్రహావిష్కరణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఒడితల ప్రణవ్ మాట్లాడుతూ భారత దివంగత ప్రధాని పివి నర్సింహారావు చరిత్ర రానున్న భావితరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. దేశం కష్టకాలంలో ఉన్నప్పుడు వారి చేపట్టిన ఆర్థిక సంస్కరణలు దేశానికి మార్గదర్శకంగా నిలిచాయన్నారు. మాజీ ప్రధాని పివి నర్సింహారావు తమ కుటుంబానికి అత్యంత దగ్గరి వ్యక్తి అని, ఆయనతో ఉన్న అనుబంధాలను మా తాత సింగాపూర్ రాజేశ్వర్‌రావు, మా అమ్మనాన్నలు ఎప్పుడు ఆయన జ్ఞాపకాలు నెమరువేసుకుంటారని ప్రణవ్ గుర్తు చేసారు. భారత విద్యారంగానికి అధిక ప్రాధాన్యతనిస్తూ దేశా వ్యాప్తంగా నవదయ పాఠశాలలను స్థాపించి అనేక మంది పేద విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపిన మహనీయుడు పివి నర్సింగరావు అన్నారు. అలాంటి మహనీయుడి గురించి మాట్లాడే తనకు రావడం గొప్ప అనుభూతిగా ఉందని ప్రణవ్ అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించాక హుజురాబాద్ కేంద్రంగా పివి నర్సింహారావు జిల్లాగా చేయాలని తాను, ఎంతగానో కృషి చేస్తున్నానని, పూనరవ్యిభజనం జరిగే కార్యక్రమంలో పివి జిల్లాగా చేసేందుకు కృషి చేస్తానని హుజురాబాద్ ప్రజల మనోవాంచనను సహకారం చేస్తానని హుజురాబాద్ గడ్డకు పివి జిల్లాగా ఏర్పాటు అయ్యే అవకాశం ముందుగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకటరెడ్డి, కటంగూరి రాంచంద్రారెడ్డిలతో పాటు వందలాది మంది కాంగ్రెస్ నాయకులు పలువురు పాల్గొన్నారు.